Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 178 విశాఖపట్నం, 26 ఏప్రిల్ 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## పోర్ట్ అథారిటీ చైర్మన్ డా. ఎం.అంగముత్తు తో బిజెపి సీనియర్ నాయకులు జీవీఎల్ సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పోర్టు అభివృద్ధి, సంబంధిత అనేక ఇతర అంశాలపై కూలంకషంగా చర్చ.. ఈమధ్య కాలంలో విశాఖపట్నం పోర్టు సాధించిన అనేక విజయాలకి చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ఐఏఎస్ని, ఇతర అధికారులని జీవీఎల్ అభినందించారు. రానున్న సంవత్సరంలో విశాఖ పోర్టు అభివృద్ధికి సంబంధించిన కార్యాచరణ పై కూలకషంగా జీవీఎల్ అధికారులతో చర్చించారు. అలాగే గత సంవత్సరం నిర్మాణం చేయబడ్డ విశాఖపట్నం అంతర్జాతీయ క్రూస్ టెర్మినల్ గూర్చి, త్వరలో ప్రారంభం కానున్న క్రూస్ సేవల పై కూడా వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ క్రూస్ సేవలు విశాఖపట్నం ప్రాంత పర్యాటక అభివృద్ధికి, అలాగే బ్రాండ్ వైజాగ్ అభివృద్ధికి బాగా తోడ్పడతాయని జీవీఎల్ తెలియచేశారు.

## తగ్గేదేలే.. మరో జైత్రయాత్రకు సీఎం జగన్ సిద్ధం

వై నాట్ 175 అసెంబ్లీ.. 25 ఎంపీ సీట్స్.. టార్గెట్గా వైఎస్ఆర్సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పావులు కదుపుతున్నారు. ఇప్పటికే మేమంతా సిద్ధం బస్సు యాత్రతో వైసీపీ శ్రేణుల్లో జోష్ నింపారు. మార్చి 27న కడప జిల్లా ఇడుపులపాయ నుంచి ప్రారంభమైన యాత్ర.. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగిసింది. మొత్తం 2100 కిలోమీటర్ల మేర బస్సుయాత్ర సాగింది. 86 నియోజకవర్గాల్లో పర్యటించిన సీఎం జగన్.. ఇప్పటివరకు 16 బహిరంగసభలు, 6 ప్రత్యేక సమావేశాలు, 9చోట్ల భారీ రోడ్షోలలో పాల్గొన్నారు. నిన్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర ముగియగా.. ఇవాళ.. పులివెందుల వైసీపీ అభ్యర్థిగా సీఎం జగన్ నామినేషన్ దాఖలు చేశారు.

ఒకవైపు సంక్షేమ పథకాలు, అభివృద్ధి..



మరోవైపు గడప గడపకు మన ప్రభుత్వంతో ప్రజా ప్రతినిధుల్ని ప్రజలతో మమేకం చేసిన ముఖ్యమంత్రి జగన్ మరో జైత్రయాత్రకు సిద్ధం అవుతున్నారు. ఎన్నికల

(మిగతా 2లో)

## గెలిస్తే వాషింగ్టన్ డీసీ చేస్తా అన్నావ్.. రాజధానే లేకుండా చేశావ్ జగనన్నా.. షర్మిల



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల హడావిడి కొనసాగుతుంది. అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. అయితే ఈ ఎన్నికల్లో వైయస్ జగన్ వైయస్ షర్మిల ప్రత్యర్థులుగా తలపడడం ఏపీ రాజకీయాలలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఎన్నికలు మొదలైన నాటి నుండి నేటి వరకు వైయస్ జగన్, వైయస్ షర్మిల తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేసుకుంటూ రాజకీయాలను రసవత్తరంగా మారుస్తున్నారు.

**రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ**

ఇక తాజాగా విజయవాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న వైఎస్ షర్మిల జగన్మోహన్ రెడ్డి పై మరోమారు విరుచుకుపడ్డారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ పాలన పై తీవ్ర ఆరోపణలు చేసిన షర్మిల ఒక్క ఛాన్స్ ని అడిగితే నమ్మి అవకాశం ఇచ్చినందుకు ఏపీని నాశనం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ను రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశాయని వైయస్ షర్మిల విమర్శించారు.

**జగన్ వల్లనే ఈ దుస్థితి**

వైయస్ జగన్ ప్రజలను మోసం చేస్తున్నారని వైఎస్ షర్మిల నిప్పులు చెరిగారు. ఏపీలో రాజధాని ఎక్కడో చెప్పుకోలేని స్థితిలో ఉన్నామని వైయస్ షర్మిల ఆవేదన వ్యక్తం

(మిగతా 2లో)

## కె.సందీప్ వాల్తేర్ డివిజన్ సీనియర్ డిసిఎంగా బాధ్యతలు స్వీకరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కె. సందీప్ ఈస్ట్ కోస్ట్ రైల్వే యొక్క వాల్టెయిర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్గా గురువారం అఖిలేష్ కుమార్ త్రిపాఠి నుండి సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్గా సంబల్పూర్ డివిజన్కు బదిలీ అయ్యారు. శ్రీ సాందీప్ 2013 ఇండియన్ సివిల్ సర్వీస్ బ్యాచ్కి చెందిన ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ అధికారి. అతని ప్రస్తుత నియామకానికి ముందు, సందీప్ ఖుర్దా డివిజన్ యొక్క సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్గా పనిచేశారు, ఇక్కడ అతని నాయకత్వం మరియు వ్యూహాత్మక దృష్టి కార్యాచరణ నైపుణ్యాన్ని నడపడంలో కీలక పాత్ర పోషించింది.

(మిగతా 2లో)

## ఆఖరి రోజు విశాఖ పార్లమెంటుకు 12 నామినేషన్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆఖరి రోజు గురువారం విశాఖపట్టణం పార్లమెంటు స్థానానికి 12 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో ఎనిమిది మంది స్వతంత్ర అభ్యర్థులు ఉండగా మిగిలిన వారు వివిధ పార్టీల నుంచి ప్రాతినిధ్యం వహించిన వారున్నారు. వారంతా విశాఖ పార్లమెంటు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సంబంధిత పత్రాలను అందజేశారు. వారి నుంచి జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి డా.ఎ. మల్లిఖార్జున నామినేషన్ పత్రాలను స్వీకరించి ప్రతిజ్ఞ చేయించారు.

రాడికల్ పార్టీ నుంచి దేవర శంకర్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి బిక్కవోలు చలమాజీ రావు, జై భీమ్ రావు భారత్ పార్టీ నుంచి నక్క నమ్మి గ్రేస్, ఇండియా ప్రజా బంధు పార్టీ నుంచి అందుకూరి విజయభాస్కర్, స్వతంత్ర అభ్యర్థులుగా పట్టపగలు రాజా రమేష్, వియ్యపు గంగరాజు, మెహబూబ్ సుభాన్, కొల్లి నాగరాజు, లగుడు గోవిందరావు, వాసుపల్లి సురేష్, పొన్నాడ జనార్ధన్, పిడిది అప్పారావు నామినేషన్లు దాఖలు చేశారు.

## ఎస్..ఇదే కడప, రాయలసీమ కల్చర్ - సీఎం జగన్..!



ఏపీలో ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరింది. గురువారంతో నామినేషన్లు పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి జగన్ పులివెందులలో తన నామినేషన్ దాఖలు చేసారు. అంతకుముందు పులివెందులలో జరిగిన సభలో సంచలన వ్యాఖ్యలు చేసారు. సోదరి షర్మిలను టార్గెట్ చేసారు. పులివెందుల, కడప, సీమ కల్చర్ గురించి మాట్లాడే వారికి సమాధానం ఇచ్చారు. శుక్రవారం వైసీపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. ఎన్నికల ప్రచార యాత్రకు జగన్ సిద్ధం అవుతున్నారు.

**జగన్ నామినేషన్**

వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్ పులివెందుల వైయస్ఆర్ సీపీ అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. పులివెందుల సీఎస్ఐ గ్రౌండ్లో బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం నేరుగా మినీ సెక్రటేరియట్లోని ఆర్వో ఆఫీస్కు వెళ్లారు. పులివెందుల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైయస్ అవినాష్రెడ్డి పాల్గొన్నారు. ఇప్పటికే జగన్ తరపున ఒక సెట్ నామినేషన్ దాఖలైంది. ఈ రోజు నామినేషన్ దాఖలు చేయటంతో పాటుగా సభలో పాల్గొనటం ద్వారా జగన్ మలి విడత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. జగన్ సతీమణి భారతి పులివెందులలో వారం రోజుల పాటు ప్రచారం చేయనున్నారు.

**షర్మిల పై జగన్ వ్యాఖ్యలు**

పులివెందుల సభలో జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. పులివెందుల కల్చర్, కడప కల్చర్, రాయలసీమ కల్చర్ అంటూ వేలెత్తి చూపించే కార్యక్రమం చేస్తున్నారని జగన్ పేర్కొన్నారు ఎస్.. మంచి చేయడం మన కల్చర్.. మంచి మనసు మన కల్చర్.. మాట తప్పకపోవడం మన కల్చర్.. బెదిరింపులకు లొంగకపోవడం మన కల్చర్ అంటూ జగన్ చెప్పుకొచ్చారు. పులివెందులను

(మిగతా 2లో)

## ఏయూ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా లభించింది. ఈ మేరకు దీనికి సంబంధించిన ఉత్తర్వులు యూజీసీ నుంచి ఏయూకు అందాయి. ఈ సందర్భంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావుని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. 2031 సంవత్సరం వరకు ఏయూ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ హోదాను పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు యూజీసీ జారీ చేసింది. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, ఓఎస్డిలు ఆచార్య వి.కృష్ణమోహన్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ, రాహుల్ వ్యాఖ్యలు.. కోడ్ ఉల్లంఘనపై ఈసీ నోటీసులు



**దిల్లీ:** లోక్సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ఇటీవల వివాదాస్పదమైన విషయం తెలిసిందే. విద్వేష ప్రసంగాలతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని వీరిపై ఫిర్యాదులు వచ్చాయి. వీటిని పరిశీలించిన కేంద్ర ఎన్నికల సంఘం.. కోడ్ ఉల్లంఘన కింద భాజపా, కాంగ్రెస్ అధ్యక్షులకు నోటీసులు జారీ చేసింది.

ఇటీవల రాజస్థాన్లో ప్రధాని మోదీ చేసిన ప్రసంగంపై కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంలు ఈసీకి ఫిర్యాదు చేశాయి. ఇదే సమయంలో రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యలపై భాజపా కూడా ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ ఫిర్యాదులను స్వీకరించిన ఈసీ తొలిసారి ఉల్లంఘనగా భావించి భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా, ఏఐసీసీ అధినేత మల్లికార్జున్ ఖర్గేకు నోటీసులిచ్చింది. ఏప్రిల్ 29 ఉదయం 11 గంటల్లోగా ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

ఈ నోటీసుల్లో ఎక్కడా మోదీ, రాహుల్, ఖర్గే పేర్లను ఈసీ నేరుగా ప్రస్తావించలేదు. ఇదే సమయంలో రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. "అభ్యర్థులు, ముఖ్యంగా స్టార్ క్యాంపెయినర్ల ప్రవర్తనకు రాజకీయ పార్టీలే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు ఇలాంటి విద్వేష ప్రసంగాలు చేస్తే అవి తీవ్ర పరిణామాలకు దారితీస్తాయి" అని గుర్తుచేసింది.

రాజస్థాన్లోని ఎన్నికల

(మిగతా 2లో)

## జగన్ ఇంటికి పోవడం ఖాయం: చంద్రబాబు



**రాజంపేట:** రాష్ట్రంలో తిరుగుబాటు మొదలైందని.. జగన్ ఇంటికి పోవడం ఖాయమని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేటలో నిర్వహించిన తెదేపా, జనసేన, భాజపా ఉమ్మడి బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. రాజంపేట ప్రజల జీవితాలు బాగుపడాలంటే మిథున్రెడ్డి ఓడిపోవాలన్నారు. వైకాపాకు ఓటు వేస్తే ఏం జరుగుతుందో ప్రజలంతా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

"రాజంపేట జిల్లా ఏర్పాటు చేయకుండా ఇక్కడి వారికి అన్యాయం చేశారు. రాజంపేటను జిల్లా కేంద్రం చేసి అభివృద్ధి చేస్తాం. రాజంపేట, రాయచోటి, మదనపల్లె.. దేనికీ అన్యాయం చేయం. ఎక్కడైనా ప్రజాభిప్రాయం మేరకే పాలన జరగాలి. రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం కిరణ్కుమార్రెడ్డిది. మేం వచ్చాక అన్నమయ్య ప్రాజెక్టును బాగు చేసి.. బాధితులను ఆదుకుంటాం. పేదలకు రెండు..మూడు సెంట్లు ఇంటి జాగా ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇస్తాం. గాలేరు-నగరి కాలువ పూర్తి చేసి.. కృష్ణా జలాలు తీసుకొస్తాం. ఏప్రిల్ నుంచే పింఛను రూ.4వేలు ఇంటి వద్దే ఇస్తాం. 3 నెలల బకాయిలు జులైలో ఇస్తాం. తెదేపా మద్దతుదారుల పింఛన్లు తీసేశారు.. మేం వచ్చాక ఇస్తాం. ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకు రూ.3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

వైకాపా ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కేద్దాం.. కూటమి ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. రాజంపేటలో నిర్వహించిన తెదేపా, భాజపా, జనసేన ఉమ్మడి సభలో పవన్ మాట్లాడారు. మంత్రి పెద్దిరెడ్డి తీసుకొచ్చిన రౌడీయిజం, ఫ్యాక్షనిజం అంతం కావాలంటే కూటమి ప్రభుత్వం రావాలన్నారు.

"రాజ్యాధికారం కొన్ని కుటుంబాల చేతుల్లోనే ఉంది.. ఇది మారాలి. ఓడిపోతామని తెలిసి జగన్.. 70 నియోజవకర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చారు. అందులో రాజంపేట మొదటిది. సారా వ్యాపారం చేసుకునే మిథున్రెడ్డి నేను పోటీ చేస్తున్న పిఠాపురం వచ్చి నన్ను ఓడిస్తారట. యువత తలచుకుంటే మార్పు ఎందుకు రాదు?పెద్దిరెడ్డి, మిథున్రెడ్డిని ఎదుర్కొనే గుండెబలం యువతకు లేదా?ఉపాధి అవకాశాలు లేక యువత రోడ్లపై తిరుగుతున్నారు. సంపదంతా పెద్దిరెడ్డి, ఆయన సోదరుడు,

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### తగ్గేదేలే.. మరో జైత్రయాత్రకు సీఎం జగన్ సిద్ధం

ప్రచారంలో భాగంగా ఇప్పటికే సిద్ధం, మేమంతా సిద్ధం పేరుతో చేసిన యాత్రలతో ప్రజా మద్దతు వైసీపీకే ఉందని నిరూపించారు. రెండు రోజుల్లో మరో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించబోతున్నారు.

ఈ నెల 27 లేదా.. 28వ తేదీ నుంచి సీఎం జగన్ ఎన్నికల సభల్లో పాల్గొనేలా వైసీపీ కార్యాచరణ రూపొందిస్తోంది. ఎన్నికలకు ఎంతో సమయం లేకపోవడంతో.. 15 రోజుల్లో 45 నియోజకవర్గాల్లో పర్యటించేలా రోడ్ మ్యాప్‌కు వైసీపీ ముఖ్యనేతలు తుది మెరుగులు దిద్దుతున్నారు.

ప్రతిరోజూ రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రల వారీగా ఒక్కో సభ ఉంటుందని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. సభల్లో తన పాలనలో జరిగిన అభివృద్ధిని, కుల, మత, వర్గ, జాతి, రాజకీయ బేధాల్లేకుండా అందించిన సంక్షేమ లబ్ధిని వివరిస్తూనే.. మరోవైపు ప్రతిపక్ష కూటమి కుట్రలను ఎండగట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి..

### గెలిస్తే వాషింగ్టన్ డీసీ చేస్తా అన్నావ్.. రాజధానే లేకుండా చేశావ్ జగనన్నా.. షర్మిల

చేశారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రం ఎక్కడైనా ఉంది అంటే అది ఏపీనే అంటూ వైయస్ షర్మిల పేర్కొన్నారు. జగన్ వల్లనే ఇటువంటి దుస్థితి వచ్చిందని ఆమె విమర్శించారు.

**చెప్పిందేంటి .. కానీ చేసిందేంటి?**

ఒకసారి అవకాశం ఇస్తే అమెరికాలోని వాషింగ్టన్ డీసీ ని చేస్తానని జగన్ చెప్పారని, కానీ గెలిచిన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా చేశాడని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్నికలలో కాంగ్రెస్ ను గెలిపించాలని వైయస్ షర్మిల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీ అండదండలతో రాష్ట్రంలో వైయస్ఆర్ సంక్షేమ పాలనను తీసుకొస్తానన్నారు. గత పదేళ్లుగా టీడీపీ, వైసీపీలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాయని షర్మిల ఆరోపించారు.

**జగన్ వైఎస్సార్ ఆశయాలను పట్టించుకోలేదు**

వైయస్ఆర్ వారసుడిగా చెప్పుకునే జగన్ ఆయన ఆశయాలను పట్టించుకోలేదు. వైయస్ఆర్ ఆశయాలు నిలబెట్టాలంటే రైతును రాజు చేయాలి. ఇళ్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇళ్ళు కట్టించాలి. ఉద్యోగాలు ఇవ్వాలి. అప్పుడే వైయస్ఆర్ వారసులు అవుతారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే వైయస్సార్ పాలన వస్తుందని, అభివృద్ధి జరుగుతుందని అన్నారు వైయస్ షర్మిల.

### కె.సందీప్ వాల్తేర్ డివిజన్ సీనియర్ డిసిఎంగా బాధ్యతలు స్వీకరణ

ఖుర్దా రోడ్ డివిజన్‌లో అసిస్టెంట్ ఆపరేషన్స్ మేనేజర్‌గా రైల్వేలో తన కెరీర్‌ను ప్రారంభించి, అతను వాల్టెయిర్ డివిజన్‌లో ఏరియా మేనేజర్/వైజాగ్ స్టీల్ ప్లాంట్‌గా, సంబల్‌పూర్ డివిజన్‌లో డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్‌గా మరియు సంబల్‌పూర్ డివిజన్ సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ (మూవ్‌మెంట్)గా కూడా పనిచేశాడు. అతను ట్రాఫిక్ & కార్యకలాపాలలో అపారమైన జ్ఞానం కలిగి ఉన్నాడు మరియు ఈస్ట్ కోస్ట్ రైల్వేలో వివిధ హోదాల్లో పనిచేశాడు.

### ఎస్..ఇదే కడప, రాయలసీమ కల్చర్ - సీఎం జగన్..!

తెలుగు సీమ అభిమానించింది, నమ్మింది, కలసి నడిచిందని వివరించారు. ఇలా రాష్ట్రంలో ప్రతి ఒక్క గ్రామంలోనూ మన పులివెందుల, మన కడప, మన రాయలసీమ మంచితనం, మాటకు నిలబడే గుండె ధైర్యం అర్థమయ్యింది కాబట్టే, ఓ వైయస్ఆర్, ఓ జగన్‌ను ప్రతి మారుమూల గ్రామంలో కూడా అభిమానించేవాళ్లు కోట్ల మంది కనిపిస్తున్నారుని జగన్ చెప్పుకొచ్చారు.

**పులివెందులలో భారతి ప్రచారం**

వైయస్ఆర్ మీద కుట్రలు, కుతంత్రాలు చేసిన ఆయన శత్రువులతో పసుపు చీర కట్టుకొని, వారి ఇళ్లకు వెళ్లి, వారికి మోకరిల్లి, వారి కుట్రలో భాగం అవుతూ, వారి స్క్రిప్టులను చదివి వినిపిస్తున్న వీళ్లా వైయస్ఆర్ అభిమానులు అంటూ షర్మిల పైన జగన్ ఫైర్ అయ్యారు. వివేకా హత్య కేసు గురించి కీలక వ్యాఖ్యలు చేసారు. వివేకాకు రెండో వివాహం, సంతానం ఉందని గుర్తు చేసారు. ఎవరు ఫోన్ చేస్తే అవినాశ్ వెళ్లాడో గుర్తించాలన్నారు. వైఎస్సార్ ఎవరి మీద పోరాటం చేసారో..వారి కుట్రలో తన చెల్లెమ్మలు భాగస్వాములు అయ్యారన్నారు. అవినాశ్ తప్పు చేయలేదని తాను బలంగా నమ్ముతున్న కారణంగానే సీటు ఇచ్చానని జగన్ స్పష్టం చేసారు.

### మోదీ, రాహుల్ వ్యాఖ్యలు.. కోడ్ ఉల్లంఘనపై ఈసీ నోటీసులు

ప్రచారంలో కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఆ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సంపదను మైనార్టీలకు పంచి పెడుతుందని, మహిళల మంగళసూత్రాలను వదిలిపెట్టదని ప్రధాని దుయ్యబట్టారు. దీనిపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈసీ దృష్టికి తీసుకెళ్లింది.

ఇక రాహుల్ గాంధీ తన ప్రసంగాలతో దేశాన్ని విభజించాలని చూస్తున్నారని, పేదరికంపైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని భాజపా దుయ్యబట్టింది. దళితుడిననే కారణంతో తనను అయోధ్య ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానించలేదంటూ ఖర్గే ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారని కమలం పార్టీ వీరిద్దరిపై ఫిర్యాదులు చేసింది.

### జగన్ ఇంటికి పోవడం ఖాయం: చంద్రబాబు

కుమారుడు మిథున్‌రెడ్డి వద్దే ఉండిపోయింది. అన్నమయ్య డ్యామ్ ప్రమాదంలో ఉందని ముందే హెచ్చరించారు. డ్యామ్‌లో ఇసుక తోడేయడం వల్ల 39 మంది చనిపోయారు. డ్యామ్‌లు కొట్టుకుపోతున్నా పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి పట్టించుకోరు. ప్రశాంతంగా కూర్చుని మద్యం వ్యాపారం చేసుకుంటున్నారు. రాజంపేట ప్రాంతానికి పరిశ్రమలు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. ఇక్కడి ముఠా నేతలు రూ.10వేల కోట్ల జీఎస్టీ ఎగ్గొట్టారు. ” అని విమర్శించారు.

## నేటి నుండి ఓటర్ స్లిప్ ల పంపిణి - రిటర్నింగ్ అధికారి భాస్కర రెడ్డి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల నామినేషన్ ఘట్టం ముగిసిన దరిమిలా ఎన్నికల సంఘము సూచనల మేరకు శుక్రవారం నుండి నియోజకవర్గం లో ఓటర్ స్లిప్ ల పంపిణి కార్యక్రమం చేపట్టనున్నట్లు భీమిలి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్థానిక ఆర్ డి ఓ భాస్కరరెడ్డి తెలిపారు. గురువారం స్థానికం గా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో సుమారు 30 మంది సెక్టర్ అధికారులు, 350 మంది బిఎల్ఓ లు ప్రతి ఇంటికి వెళ్లి నేరుగా ఓటరును కలిసి ఓటర్ స్లిప్ లను అందజేయనున్నారని ఆయన అన్నారు. ఇంటికి, అపార్టమెంట్ లకు గ్రూప్ హౌస్ లకు వచ్చే ఎన్నికల సిబ్బందిని లోపలికి అనుమతించి ఎన్నికల సంఘానికి సహకరించాలని ఆయన కోరారు మే 13 న జరగనున్న ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గం లో సుమారు 85 శాతం పోలింగ్ జరిగేలా తాము కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. 800 మంది దాటి ఉన్న సుమారు 220 పోలింగ్ కేంద్రాల్లో రెండు సిసి కెమెరాలు (ఒకటి లోపల, మరొకటి బయట) ఏర్పాటు చేయనున్నామని, అలాగే ప్రతి పోలింగ్ కేంద్రం లోపోలీస్ ల ఆధ్వర్యంలో శాంతి భద్రతల పరిరక్షణ ఏర్పాట్లు, తాగు నీరు, విద్యుత్ సౌకర్యం వంటి ఏర్పాట్లు చేశామని ఆయన వివరించారు.

## ముగిసిన నామినేషన్ ల ఘట్టం చివరి రోజు 3 నామినేషన్ల దాఖలు

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 18 న ప్రారంభమయిన నామినేషన్ దాఖలు ప్రక్రియ గురువారం తో ముగిసింది. చివరి రోజు 3 నామినేషన్లు దాఖలు అయ్యాయి. వీరిలో జనసేన పార్టీ నుండి జి శ్రీనివాసరావు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి కోలా హరిబాబు, స్వతంత్ర అభ్యర్థిగా మేకా సత్య కిరణ్ తమ నామినేషన్ పత్రాలను నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్థానిక ఆర్ డి ఓ భాస్కరరెడ్డి కి అందజేశారు. 22 మంది అభ్యర్థులు 32 నామినేషన్ లు దాఖలు : ఈ నెల 18 వ తేదీన ప్రారంభమైన నామినేషన్ దాఖలు ప్రక్రియ లో భాగం గా 18 న తెలుగుదేశం నుండి గంటా శ్రీనివాసరావు 4 సెట్లు, అదే పార్టీ నుండి గంటా రవి తేజ 3 సెట్లు,19 వ తేదీన ఇద్దరు స్వతంత్రులు,20 వ తేదీన , బహుజన సమాజ్ పార్టీ నుండి భాగం గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ నుండి అడ్డాల వెంకట వర్మరాజు( హాసిని వర్మ)2 సెట్లు, అదే పార్టీ నుండి అడ్డాల స్వప్న 1 సెట్, ఒక స్వతంత్ర అభ్యర్థిని,23 న ముగ్గురు స్వతంత్రులు,24 వ తేదీన జై భారత్ నేషనల్ పార్టీ నుండి ఇల్లిపిల్లి అనిల్ కుమార్, ప్రజా ప్రస్థానం పార్టీ నుండి దాసరి లక్ష్మీ సంధ్య,వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ముత్తంశెట్టి శ్రీనివాసరావు 4 సెట్లు అదే పార్టీ నుండి ముత్తంశెట్టి జ్ఞానేశ్వరి 2సెట్లు,సమాజ్ వాది పార్టీ నుండి చోడిపల్లి రాజు, కాగా చివరి రోజు 25 వ తేదీన జనసేన పార్టీ నుండి జి శ్రీనివాసరావు,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి కోలా హరిబాబు, స్వంతంత్ర అభ్యర్థిగా మేక సత్య కిరణ్ లు నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఉన్నారు. నియోజకవర్గ ఎంఎల్ ఏ స్థానం కు పోటీ చేసేందుకు మొత్తం 20 మంది అభ్యర్థులు 32 నామినేషన్లను దాఖలుచేసారు. నామినేషన్ లు పరశీలన ఈ నెల 26 న, ఈ నెల 29 న నామినేషన్ ల ఉపసంహరణ కు అవకాశం ఉంది.

## మీ ఓటు....మీ భవిష్యత్తు



**విజయనగరం:** మీరు వేసే ప్రతీ ఓటు మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని అసిస్టెంట్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కోట జంక్షన్, బాలాజీ జంక్షన్, మయూరి జంక్షన్ వద్ద కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నిర్వహించి, ఓటు హక్కు వినియోగం పట్ల అవగాహన కల్పించారు. హుషారైన నృత్యాలను ప్రదర్శించిన ఉర్రూతలూగించారు.

ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ త్రివినాగ్ మాట్లాడుతూ, ఓటు వజ్రాయుధం లాంటిదని పేర్కొన్నారు. మన భవిష్యత్తును నిర్ణయించే ఓటును చాలా ఆలోచించి సరైన వ్యక్తికి వేయాలని సూచించారు. కెవైసి యాప్‌లో ప్రతీ అభ్యర్థి వివరాలు ఉన్నాయని, వాటిని సూచి నిర్ణయించుకోవాలని చెప్పారు. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని, దానిని నిర్ణయించుకొనే శక్తి ఓటుకే ఉందని స్పష్టం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతీఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకొని శతశాతం ఓటింగ్‌ను నమోదు చేయాలని కోరారు. 1950 కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, అలాగే ఓటుకు సంబంధించిన వివరాలను కూడా తెలుసుకోవచ్చునని సూచించారు. ఎన్నికలు అన్నవి ప్రజాస్వామ్యానికి అతిపెద్ద పండుగ లాంటివని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, స్వీప్ నోడల్ ఆఫీసర్, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరావు, జిల్లా క్రీడాధికారి వెంకటేశ్వర్రావు, ట్రైబల్ యూనివర్సిటీ డీన్ జెఏ మిశ్రా, ఏఓ డాక్టర్ ఎన్‌వి సూర్యనారాయణ, రీసోర్స్ పర్సన్ పద్మనాభం, హౌసింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వైసిపి ఎన్నికల ప్రచారం

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మున్సిపాలిటీలో 12వ వార్డులో నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా యు.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు),అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా బూడి ముత్యాలనాయుడులను గెలిపించాలని గురువారం నాడు ఎంపిపి బోదెపు గోవింద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు యర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా వారు ఓటర్లతో మాట్లాడుతూ నవ రత్నాల రూపంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక పార్టీ వైసీపీ అని,మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 95శాతం అమలు చేసిన ఘనత కూడా వైసీపీకే దక్కుతుందన్నారు. ఓటర్లంతా ఆలోచించి తమకు తమ పిల్లల భవిష్యత్ కోసమై ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసివైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులిద్దరిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మోహన్,రాంబాబు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవంతి సమక్షం లో వైసీపీ లోకి చేరికలు

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు సమక్షం లో పలువురు వైసీపీ తీర్థం బుచ్చుకొన్నారు. ఈ సందర్భం గా స్థానికం గా గల ఎం ఎల్ ఏ అవంతి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో పేర్కొంటూ క్యాంపు కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో జీవీఎంసీ 46 వ డివిజన్ సింగాలమ్మ పురం కు చెందిన పలువురు వైసీపీ లోకి చేరారు. వారికి ఎం ఎల్ ఏ అవంతి పార్టీ కండువాలు వేసి పార్టీ లోకి సాదరం గా ఆహ్వానించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో అవంతి శ్రీనివాసరావు గెలుపునకు కృషి చేస్తామని వారు అన్నారు. కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు.




శుక్రవారం 26-04-2024

క్రోధి నామ సంవత్సరము

ఉత్తరాయణం, వసంత ఋతువు

చైత్రమాసం

| | |
|---|---|
| తిథి | : బ. విదియ ఉ. 06.11 |
| నక్షత్రం | : అనూరాధ రా. 02.23 |
| వర్జ్యం | : లేదు |

## పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి ఫాబ్ సహాయం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 22 న విడుదలయిన పదవతరగతి పరీక్షా ఫలితాల్లో భీమిలి కి చెందిన విద్యార్థిని మైలపల్లి రిషిత శ్రీ ( 595/600) కి స్థానిక ఫాబ్ఆర్థిక సహాయం చేసింది. భీమిలి లో గురువారం జరిగిన కార్యక్రమం లో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి సభ్యులు రిషితశ్రీ కి 10వేల రూపాయిలను ఆర్థిక సహాయం గా అందజేసింది. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రిషిత శ్రీ తండ్రి మైలపల్లి లక్ష్మణరావు భీమిలి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అనిబాలిక స్థానిక బ్యాంక్ కోలనీ వద్ద గల సన్ స్కూల్ లో చదివి అత్యధిక మార్కులు సాధించి జిల్లా లోనే టాపర్ గా నిలిచి భీమిలి కి, సన్ స్కూల్ కు మంచి పేరు తెచ్చిందని అన్నారు. కార్యక్రమంలో ఫాబ్ సభ్యులు ముసునూరి సూర్య శ్రీనివాస్, కాళ్ళ సన్ని, మారోజు గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27 న పాలిసెట్

### భీమిలి పరిధిలో 6 కేంద్రాలు

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 27 శనివారం నాడు పాలిటెక్నిక్ ప్రవేశ (పాలిసెట్) పరీక్ష జరగనున్నది. ఈ సందర్భం గా స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ మురళీ కృష్ణ శుక్రవారం స్థానికం గా విడుదల చేసిన పత్రిక ప్రకటన లో పేర్కొంటూ శనివారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరగనున్న ప్రవేశ పరీక్షకు6 కేంద్రాలు ద్వారా మొత్తం 1042 మంది విద్యార్థులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. పరీక్షకు హాజరువుతున్న విద్యార్థులు హెచ్ బి పెన్సిల్, బ్లూ గాని బ్లాక్ ఇంక్ పెన్, ఎరాశర్, షార్పనర్, హాల్ టికెట్, ఆధార్ కార్డు లేదా ఏదైనా గుర్తింపు కార్డు, పదవ తరగతి ఐడి కార్డు తప్పక తెచ్చికోవాలని, పాలిసెట్ హాల్ టికెట్ పై అతికించిన ఫోటో లేక పోతే విడిగా ఫోటో తెచ్చుకోవాలని ఉదయం 10 గంటల కల్లా ఆయా పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని ఆయన స్పష్టం చేసారు. భీమిలి లో పరీక్ష కేంద్రాలు (6) : 1) ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల( నేరెళ్ల వల) ,2) ఎస్ వి ఎల్ ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (వైజాగ్ డైరెక్ట్ లైన్),3) ప్రభుత్వ జూనియర్ కళాశాల భీమిలి చిన్న బజారు) ,4) ఏపి గురుకుల పాఠశాల(బీచ్ రోడ్),5) సెడార్ ప్రాథమిక,6) సెడార్ ఉన్నత పాఠశాల (వైజాగ్ డైరెక్ట్ లైన్).



విశాఖ సమాచారమ్
శుక్రవారం 26-04-2024

## హనుమత్ విజయోత్సవం

హనుమంతుని జన్మ తిథి చైత్రమాసం లోనా , వైశాఖంలోనా ఎప్పుడు చేసుకోవాలనే అనుమానం చాలామందిలో కలుగుతుంది

అలాంటి వారు ఈ కథనం చదివితే సందేహాన్ని నివృత్తి చేసుకోవచ్చు.

పరాశర సంహిత అనే గ్రంథం ప్రకారం ఆంజనేయుడు వైశాఖ బహుళ దశమి , శనివారం జన్మించారని తెలిపారు.

అదే రోజున హనుమంతుని జన్మ తిథి చేసుకోవాలని చెబుతారు.

అయితే కొన్ని ఐతిహాసాల ప్రకారం చైత్ర పౌర్ణమి నాడు నికుంభుడు తదిరత రాక్షసులను సంహరించి హనుమంతుడు విజయం సాధించినట్లు కనిపిస్తుంది.

ఈ కారణంగా ఆ రోజు హనుమద్ విజయోత్సవం చేసుకునే సంప్రదాయం కొన్ని చోట్ల ఉంది.

దీన్ని ఉత్తరాదిలో హనుమంతుని జన్మ తిథిగా చేసుకుంటారు.

అలాగే చైత్ర పూర్ణిమ నాడు హనుమంతుని విజయోత్సవం దక్షిణాదిలో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో చాలా ఘనంగా జరుపుకుంటారు.

ఆంజనేయస్వామి వారి నిలువెత్తు విగ్రహం దగ్గర దగ్గరగా 60 అడుగుల శోభా యాత్రగా ఊరేగిస్తారు.చైత్ర పూర్ణిమ హనుమత్ విజయోత్సవం నుండి నుంచి 41 రోజుల పాటు ఆంజనేయునికి దీక్ష చేస్తారు.

ఈ దీక్ష చివరి రోజున హనుమంతుని జన్మ తిథి చేసుకుంటారు. ఈ 41 రోజులు తెలుగు ప్రజలు ఆంజనేయునికి ఉత్సవాలను జరుపుతారు.

వైశాఖ బహుళ దశమి నాడు దీక్షా విరమణ చేసి వైభవంగా పూజలు నిర్వహిస్తారు.

హనుమంతుని జన్మ తిథి వైశాఖ బహుళ దశమినాడు జరుపుకునేందుకు ఓ బలమైన కారణం వుంది.

"కలౌ పరాశర స్మృతి:" అని శాస్త్రాలు చెప్తున్నాయి.

శ్లో: వైశాఖే మాసి కృష్ణాయాం దశమ్యాం మందవాసరే

పూర్వాభాద్ర ప్రభూతాయ మంగళం శ్రీ హనూమతే ॥

అని చెప్పబడింది. దీని ప్రకారం వైశాఖ మాస బహుళ దశమి నాడు హనుమంతుని జన్మ తిథి జరుపుకుంటారు.

ఈ రోజున హనుమాన్ చాలీసా , ఆంజనేయ స్తోత్రాలను స్వామిని స్తుతిస్తే అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయి.

చైత్ర పూర్ణిమను హనుమాన్ విజయోత్సవం అంటారని పెద్దలు చెప్తారు. పరాశర సంహితను అనుసరించి హనుమంతుడు అవతరించింది వైశాఖ బహుళ దశమి నాడు అని పరాశర మహర్షి చెప్పారు.

శ్రీ రాముడి సీతామాతతో కలిసి అయోధ్యను చేరుకున్నాక, లంకలో రావణునిపై విజయానికి కారణం హనుమయేనని రాముడు ప్రకటించి, చైత్ర పూర్ణిమను హనుమాన్ విజయోత్సవంగా నిర్ణయించారట.

మన హిందూ సమాజంలో జాడ్యం, బద్ధకం, నిర్లిప్తత, తమస్సు మొదలైన గుణాలు పెరిగిపోయాయి. అవన్నీ వదలాలంటే, తప్పకుండా ఆంజనేయ స్వామి వారిని వేడుకోవాలి.

అప్పుడే హిందువుల్లో చైతన్యం ఉట్టిపడుతుంది, జడత్వం నశిస్తుంది. కనుక సనాతన ధర్మ పునర్వైభం, భారతదేశ సంరక్షణ, ప్రపంచ శాంతి అనేవి సంకల్పాలుగా చేసుకుని, మనం కూడా ఈ 40 రోజుల పాటు ఇంట్లోనే హనుమాన్ చాలీసా పారాయణ చేయవచ్చు.

మన కోసం చేసిన పూజ కంటే, పదిమంది మేలు కోరి చేసింది, మరింత ఫలితం ఇవ్వడమే కాదు, మనకు శీఘ్ర ఫలాన్ని, రక్షణను, కామ్యసిద్ధిని, కార్యసిద్ధిని ఇస్తుంది.

# విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడడం సరికాదు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లిలో ఎన్నికల ప్రచారంలో కేంద్ర రక్షణశాఖా మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ విద్వేశపూరిత ప్రసంగాన్ని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. ఎన్నికల్లో తమ ప్రభుత్వం వద్ద ఉన్న అభివృద్ధి ప్రణాళికలు, ఎజెండాలు వెల్లడిరచకుండా ఆర్టికల్ 370 రద్దు, రామమందిరం గురించి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. రాష్ట్రానికి సంబంధించి పోలవరం ప్రాజెక్టుకు నిధులు, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఉపసంహరణ ప్రకటన, సొంత గనులు కేటాయింపు వంటి ప్రాధాన్యత అంశాలను విస్మరించి అధికారంలోకి వస్తే ఒకే దేశం, ఒకే ఎన్నికలు అమలు చేస్తామని చెప్పడం ప్రజాస్వామిక హక్కులను, విలువలను దెబ్బతియ్యడమేనని పేర్కొన్నారు. పేదరికం, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించకుండా రామమందిరం నిర్మాణాన్ని విజయంగా చెప్పుకోవడం బాధ్యతా రహితంగా మాట్లాడడమేనన్నారు. ఎన్నికల ప్రసంగాల్లో మత విద్వేశాలను రెచ్చగొట్టి లబ్ధిపొందడానికి బిజెపి పథకం ప్రకారం వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజలు అప్రమత్తమై బిజెపి అభ్యర్థి సిఎం రమేష్‌ను, ఆ పార్టీకి మద్ధతు ఇస్తున్న టిడిపి, జనసేన పార్టీలను, దానికి అంటకాగుతున్న పార్టీలను ఓడిరచడం ద్వారా దేశ ఐక్యతను, మత సామరస్యాన్ని కాపాడుకోగలమని స్పష్టంచేశారు. ఎన్నికల ప్రసంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు, ఎజెండాలు ప్రజల ముందు వుంచకుండా వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలతో జిల్లా ప్రజలను పట్టిపీడిస్తున్న సమస్యలను ప్రధాన పార్టీలు విస్మరించడం సరికాదన్నారు. రక్షణ శాఖా మంత్రి ఎన్నికల ప్రచారానికి అనకాపల్లికి వస్తున్న సందర్భంగా స్టీల్‌ప్లాంట్ కార్మికులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమైన చర్యగా పేర్కొన్నారు. ఈ చర్య ద్వారానే ఈ ప్రాంతం పట్ల వారికి ఉన్న ప్రేమ అర్ధమౌతుందని పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేశక్తి సిఎం రమేష్‌కి ఉందనడం పచ్చి మోసం తప్ప మరొకటికాదని స్పష్టంచేశారు. ఆయనకు చిత్తశుద్ధి వుంటే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఉపసంహరించుకుం టున్నట్లు ప్రధాని మోడీతో ప్రకటించి, ప్లాంట్‌కు సొంత గనులు కేటాయిస్తున్నట్లు చెప్పించాలని డిమాండ్‌చేశారు. ఎంపి అభ్యర్థి ముత్యాలనాయుడుకు ఇంగ్లీష్ రాదని తక్కువ చేసి మాట్లాడారన్నారు. సిఎం రమేష్ ఇదే విషయాన్ని అనకాపల్లి జిల్లా వారికి సరిగ్గా మాట్లాడడం రాదని పదేపదే చెప్పడం అంటే అనకాపల్లి జిల్లా ప్రజలను అవమానపర్చినట్లే తప్ప మరొకటి కాదని గుర్తించాలని కోరారు. అనకాపల్లిజిల్లాకి వలస వచ్చి పచ్చని పల్లెలో విద్వేశాలు రెచ్చగొట్టాలని చూస్తున్న ఈ వలసపక్షిని ఓడించాలని జిల్లా ప్రజలకు సిపిఎం జిల్లా కమిటీ తరపున కె.లోకనాథం విజ్ఞప్తిచేశారు. జిల్లాలో ప్రధాన అంశాలేవి ప్రస్తావించకుండా విమర్శలకే పరిమితమయ్యారన్నారు. పోలవరం ఎడమ కాలువ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, సిపిఎస్ రద్దు వంటి అశాలపైన, పరిశ్రమల్లో స్థానికులకు 75శాతం ఉపాధి కల్పన వంటి వాటిపై తన వైఖరిని వెల్లడించకుండా తప్పుదాటు వైఖరిని ప్రదర్శించారు. మూసివేసిన తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రస్తావన లేకపోవడం అంటే జిల్లా ప్రజలను విస్మరించడమేనన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ వివిధ రూపాల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్న కూటమి ఎంపి అభ్యర్థిపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. అరకు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి అప్పలనర్సను గెలిపించాలిబిజెపి కూటమిని ఓడించి ఇండియా కూటమి బలపరిచిన అరకు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి అప్పల నర్సను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాథం పిలుపునిచ్చారు స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

## అట్టహాసంగా మాడుగుల అసెంబ్లీ అభ్యర్థి ఈర్లె అనురాధ నామినేషన్ దాఖలు

### పాల్గొన్న డిప్యూటీ సీఎం (ఎంపీ అభ్యర్థి) బూడి ముత్యాలనాయుడు



**మాడుగుల, (విశాఖ సమాచారమ్):** తారువ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మర్లమాంబ అమ్మవారి దీవెనలతో, మాడుగుల శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆశీస్సులతో 50 ఏళ్ళ చరిత్రను తిరగరాసే దిశగా, గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అనురాధ నామినేషన్ దాఖలు చేశారు. గడిచిన 50 ఏళ్లలో మహిళలకు శాసనసభ్యురాలిగా మాడుగులకు అవకాశం లేకపోవడంతో ఈ సరి అనురాధ గెలుపు ఖాయమని పార్టీ కేడర్ ఆశాభావం వ్యక్తంచేశారు. దేవరాపల్లి మండలం స్వగ్రామం తారువ నుండి మాడుగుల వరకు వేలాది జననీరజనాల మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు. ఘాట్ రోడ్డు నుండి జన ప్రభంజనం ఉవ్వెత్తున ఎగిసిపడింది. ఇదే మా బలం... జన బలం.. అంటూ జన ప్రభంజనాన్ని తలపించింది. అభిమాన నాయకురాలి వెంట మేము సైతం సిద్ధం అంటూ మండు టెండను లెక్కచేయకుండా జయ జయ నాదాలు వినిపించారు. అనంతరం వైఎస్సార్సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ స్థానిక ఎన్నికల కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు డమ్మీ అభ్యర్థిగా అనురాధ తల్లి బూడి రమణమ్మ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైసీపీ (పార్లమెంటు అభ్యర్థి) డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు నియోజకవర్గాల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని జయప్రదం చేశారు.

# జిల్లాకు వచ్చిన ఎన్నికల పరిశీలకులు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల పరిశీలకులు దల్జీత్ సింగ్ మంగత్ ఐఏఎస్, డాక్టర్ రాకేష్ కుమార్ కె. ఐఏఎస్, మోహన్ ఎం.దహికర్ ఐపీఎస్, గురువారం అనకాపల్లి జిల్లాకు వచ్చారు. వారిని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, ముందస్తు ఏర్పాట్లు సంసిద్ధత, ప్రణాళికలపై చర్చించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లాలో తీసుకుంటున్న చర్యలు పోలింగ్ కేంద్రాల వద్ద కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, భద్రతాపరమైన ఏర్పాట్లపైన అనకాపల్లి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తీరుపై చర్చించారు. సాధారణ పరిశీలకులైన దల్ జీత్ సింగ్ (ఫోన్ నం.7569624104) నర్సీపట్నం మాడుగుల చోడవరం నియోజక వర్గాలను. డాక్టర్ రాకేష్ కుమార్ కె. (ఫోన్ నం.7569634085) పెందుర్తి అనకాపల్లి ఎలమంచిలి పాయకరావు పేట నియోజకవర్గాలలో ఎన్నికల ప్రక్రియ పరిస్థితులను పరిశీలిస్తారు. మోహన్ ఎం. దహికర్ ఐపీఎస్ (ఫోన్ నం.9347821621) జిల్లాలో ప్రస్తుతం నెలకొని ఉన్న శాంతిభద్రతల పరిస్థితులు, తీసుకున్న ముందస్తు చర్యలు మొదలైన విషయాలను పర్యవేక్షిస్తారు. పరిశీలకులు 25వ తేదీ నుడి జిల్లాలో అందుబాటులో వుంటారని, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులు వారికి సమర్పించ వచ్చని చెప్పారు.

# వైసీపీలోకి చేరిన 20 కుటుంబాల నాయకులు



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** అచ్యుతాపురం మండలం పూడిమడక, కడపాలెం గ్రామాల టీడీపీ,జనసేన పార్టీల నుంచి వైసీపీలోకి పలువురు చేరినట్లు ఆ పార్టీ ప్రతినిధులు తెలిపారు. గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు సమక్షంలో రాంబిల్లిలో గల ఆయన నివాసంలో టిడిపి, జనసేన పార్టీల నాయకులైన మేరుగు సోమన్న టిడిపి, చింతకాయల అప్పలరాజు టిడిపి, సురాడు బాబురావు టిడిపి, మైలపల్లి జగదీష్ టిడిపి, కొవిరి మహేష్ టిడిపి, పిరాది మారయ్య టిడిపి, మెరుగు రాజయ్య, చెల్లూరు నగేష్, మైలపల్లి ప్రసాద్ టిడిపి, మైలపల్లి దానయ్య టిడిపి,మళ్ళ సోమేశ్, సురాడ దేముడు, చోడుపెల్లి ధనరాజు, మైలపల్లి అప్పన్నలతో పాటుగా సుమారు 20 కుటుంబాలు నాయకులు వైసీపీలో చేరారు. వీరందరికీ యువి రమణమూర్తి రాజు పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పుడిమడక గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# వేసవి ప్రత్యేక రైళ్లు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వేసవి కాలంలో ప్రయాణీకుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి, కింది షెడ్యూల్ ప్రకారం SMV బెంగుళూరు - గౌహతి మరియు సంత్రాగచ్చి - సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే నిర్ణయించింది.

SMV బెంగళూరు-గువాహటి మధ్య ప్రత్యేక రైళ్లు

రైలు నెం. 06569 SMV బెంగళూరు-గౌహతి ప్రత్యేక రైలు SMV బెంగళూరు నుండి ఆదివారం 28.04.2024 నుండి 19.05.2024 వరకు 00.30 గంటలకు బయలుదేరుతుంది, ఇది మరుసటి రోజు 19.53 గంటలకు దువ్వాడ చేరుకుని 19.55 గంటలకు బయలుదేరి 19.55 గంటలకు గువాహటికి చేరుకుంటుంది. శుక్రవారం గం. (04 పర్యటనలు)

తిరుగు దిశలో రైలు నెం. 06570 గౌహతి SMV బెంగళూరు ప్రత్యేక రైలు బుధవారం నాడు 01.05.2024 నుండి 22.05.2024 వరకు 06.00 గంటలకు గౌహతి నుండి బయలుదేరుతుంది, ఇది మరుసటి రోజు దువ్వాడకు 15.08 గంటలకు చేరుకుంటుంది మరియు 15.10 గంటలకు బయలుదేరుతుంది. సోమవారం ఉదయం 10.00 గంటలకు బెంగళూరు. (04 పర్యటనలు)

**స్టాప్‌లు:** ఈస్ట్ కోస్ట్ రైల్వే దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాస, బ్రహ్మపూర్ ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్‌లలో ప్రత్యేక రైళ్లు క్రింది స్టాప్‌లను కలిగి ఉన్నాయి.

కూర్పు: ఈ జతల రైళ్లలో 3వ ఏసీ ఎకానమీ-14, 2వ ఏసీ-4, జనరేటర్ మోటార్ కార్స్-2 ఉంటాయి.

సికింద్రాబాద్ మరియు సంత్రాగచ్చి మధ్య రిజర్వేషన్ లేని ప్రత్యేక రైళ్లు

రైలు నెం. 07234 సికింద్రాబాద్-సంత్రాగచ్చి ప్రత్యేక రైలు ఆదివారం 28.04.2024 నుండి 30.06.2024 వరకు 23.40 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు 12.00 గంటలకు దువ్వాడ చేరుకుని 12.00 గంటలకు బయలుదేరి మంగళవారం 12.02 గంటలకు సంత్రాగికి చేరుకుంటుంది. గం.

తిరుగు దిశలో రైలు నం. 07235 సంత్రాగచ్చి-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు మంగళవారం సంత్రాగచ్చి నుండి 30.04.2024 నుండి 02.07.2024 వరకు మధ్యాహ్నం 12.20 గంటలకు బయలుదేరుతుంది, ఇది మరుసటి రోజు 03.20 గంటలకు దువ్వాడ చేరుకుని, 03.22 గంటలకు బయలుదేరి 03.22 గంటలకు బయలుదేరుతుంది. బుధవారం 15.00గం.

స్టాపేజ్‌లు: పగిడిపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, సత్తెన్నపల్లి, గుంటూరు, కృష్ణా కెనాల్, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, ఎలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాస, భావర్థ్, భుక్‌పూర్, భువనత్ రోడ్, పలాస, బ్రహ్మపూర్ , సికింద్రాబాద్ మరియు సంత్రాగచ్చి మధ్య బాలాసోర్ మరియు ఖరగ్‌పూర్

కంపోజిషన్: ఈ జతల రైళ్లలో జనరల్ సెకండ్ క్లాస్- 18 మరియు సెకండ్ క్లాస్ కమ్ లగేజ్ కోచ్-2 ఉంటుంది.

ప్రజలు ఈ ప్రత్యేక రైళ్లను వినియోగించుకోవాలని కోరారు.

## అన్నదానం మహా పుణ్యఫలం: వంశీకృష్ణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అన్నదానం మహా పుణ్యఫలం అని దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు గురువారం ఎ వి.యన్ కాలేజ్ డౌన్ , సున్నపు వీధిలో జరిగిన శ్రీ శ్రీ శ్రీ బాపన ముత్యాలమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా మహా అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్టేనని అందరూ ,సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామ కమిటీ ,స్థానిక కూటమి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## శ్రీ బాపనముత్యాలమ్మ అమ్మవారి వార్షిక మహోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దక్షిణ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరయ్యారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గురువారం హాజరై అమ్మవారినీ దర్శించుకుని అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ప్రసాదాన్ని స్వయంగా వడ్డించారు. ముందుగా 37 వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు చింతపల్లి వీరన్న, అధ్యక్షులు చిత్తూరు పోలరాజు, కార్యదర్శి సిహెచ్ బాబ్జి లు వాసుపల్లినీ సాదరంగా ఆహ్వానించి సత్కరించారు.

# జుట్టు పెరగడానికి మరియు చుండ్రు తగ్గించడానికి జుట్టుకి గ్లిజరిన్ ఎలా ఉపయోగించాలి

గ్లిజరిన్ బ్యూటీ కేర్ ప్రొడక్ట్స్ లో ఉపయోగించే ఒక గొప్ప పదార్థం. ఇది షాంపూలు, కండిషనర్లు, సబ్బులు, బాడీ లోషన్లు మొదలైన వాటిలో కూడా విస్తృతంగా ఉపయోగించబడుతుంది. గ్లిజరిన్ వాతావరణం నుండి తేమను తీసి జుట్టులో ఉంచడానికి సహాయపడుతుంది.

గ్లిజరిన్ స్కాల్ప్‌కు తేమను అందించి, ఆరోగ్యవంతమైన జుట్టును ప్రోత్సహిస్తుంది. పొడి మరియు దురద స్కాల్ప్ కోసం ఇది విలువైనది. గిరజాల మరియు మందపాటి జుట్టుతో సహా అన్ని రకాల జుట్టుకు గ్లిజరిన్ అనుకూలంగా ఉంటుంది.

జుట్టుకు గ్లిజరిన్ ప్రయోజనాలు తేమను నిలుపుకుంటుంది - చర్మం వలె, జుట్టుకు తేమ అవసరం. గ్లిజరిన్ జుట్టు మరియు స్కాల్ప్ హైడ్రేట్ గా ఉంచుతుంది. ఇది వాతావరణం నుండి తేమను జుట్టులోకి లాగడం ద్వారా జుట్టును మృదువుగా మరియు తేమగా చేస్తుంది. జుట్టు పొడవును మెరుగుపరుస్తుంది - గ్లిజరిన్ జుట్టును బాగా హైడ్రేట్ చేస్తుంది కాబట్టి, ఇది విరిగిపోకుండా చేస్తుంది మరియు జుట్టు పొడవును పెంచుతుంది.

జుట్టు కోసం గ్లిజరిన్ యొక్క ప్రయోజనాలు తల దురదను నివారిస్తుంది - గ్లిజరిన్‌ను రెగ్యులర్‌గా ఉపయోగించడం వల్ల తల పొడిబారడం మరియు దురదను నివారించవచ్చు. చుండ్రును నివారిస్తుంది- చుండ్రు అనేది చాలా మందికి సాధారణ సమస్య. మీరు చుండ్రును వదిలించుకోవడానికి గ్లిజరిన్ హెయిర్ మాస్క్‌ని ఉపయోగించవచ్చు. స్ప్లిట్ ఎండ్‌లను నివారిస్తుంది - గ్లిజరిన్ ఆధారిత హెయిర్ స్ప్రేని రోజూ ఉపయో గించడం వల్ల చివర్లు చీలిపోవడాన్ని నివారించవ చ్చు. జుట్టుకు పోషణ కోసం హెయిర్ వాష్ తర్వాత గ్లిజరిన్ హెయిర్ స్ప్రేని ఉపయోగించండి.



**గ్లిజరిన్ హెయిర్ స్ప్రే** ఈ హెయిర్ స్ప్రే చేయడానికి మీకు స్ప్రే బాటిల్, నీరు, రోజ్ వాటర్, ఎసెన్షియల్ ఆయిల్ మరియు గ్లిజరిన్ అవసరం. కంటైనర్‌లో 1/4 వంతు నీరు నింపి, 1/2 కప్పు రోజ్ వాటర్ వేసి, 2-3 చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ వేసి, 2 టేబుల్ స్పూన్ల గ్లిజరిన్ వేసి బాగా షేక్ చేయండి. మీ జుట్టును తడి చేసి, మీ జుట్టు మీద అప్లై చేయండి మరియు మీ జుట్టును దువ్వెన చేయండి. ఇలా చేయడం వల్ల పొడిబారిన మరియు చిట్లిన జుట్టుకు పోషణ లభిస్తుంది. మీకు ఆయిల్ స్కాల్ప్ ఉంటే, మీ జుట్టు పొడవు మరియు చివర్లలో మాత్రమే ఉపయోగించండి.

**గ్లిజరిన్ మరియు గుడ్డు హెయిర్ మాస్క్** దీని కోసం మీకు ఒక గుడ్డు, 1 టేబుల్ స్పూన్ తేనె మరియు ఒక టేబుల్ స్పూన్ గ్లిజరిన్ అవసరం. అన్ని పదార్థాలను కలపండి మరియు హెయిర్ బ్రష్‌ని ఉపయోగించి జుట్టుపై సమానంగా వర్తించండి. 30 నిమిషాల తర్వాత, షాంపూ మరియు కండీషనర్‌తో మీ జుట్టును బాగా కడగాలి.

**కండీషనర్‌కు గ్లిజరిన్ జోడించండి** 100ml సీసా కండీషనర్‌కు 20ml గ్లిజరిన్ జోడించండి. బాటిల్‌ని బాగా కదిలించి కలపాలి. ఎప్పటిలాగే మీ జుట్టుకు కండీషనర్ ఉపయోగించండి. జుట్టును సమర్థవంతంగా హైడ్రేట్ చేయడానికి కండీషనర్‌ను కడిగే ముందు ఎల్లప్పుడూ కనీసం 3-4 నిమిషాలు వేచి ఉండండి.

**గ్లిజరిన్ మరియు తేనె మాస్క్** సమాన పరిమాణంలో తేనె మరియు గ్లిజరిన్ కలపండి. హెయిర్ బ్రష్ ఉపయోగించి జుట్టుకు సమానంగా వర్తించండి. 30 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. మీరు మృదువైన మరియు మృదువైన జుట్టును పొందవచ్చు.

**అలోవెరా, గ్లిజరిన్** ఇది మీ జుట్టుకు చికిత్స చేయడానికి గ్లిజరిన్‌ని ఉపయోగించే మరొక మార్గం. ఒక టేబుల్ స్పూన్ గ్లిజరిన్‌లో 2 టేబుల్ స్పూన్ల కలబంద జెల్ మిక్స్ చేసి 3-4 నిమిషాల పాటు తలకు మృదువుగా మసాజ్ చేయండి. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా చేయడం వల్ల జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు జుట్టు పరిమాణం పెరుగుతుంది.

**కాస్టర్ ఆయిల్ మరియు గ్లిజరిన్** ఆముదం మరియు గ్లిజరిన్ యొక్క పోషక లక్షణాలతో, ఈ మాస్క్ మీ జుట్టును మృదువుగా మరియు తేమగా ఉంచుతుంది. గ్లిజరిన్ మరియు ఆముదం ఒక్కొక్కటి 5 టేబుల్ స్పూన్లు తీసుకుని బాగా కలపాలి. జుట్టు పొడవు మీద దీన్ని వర్తించండి. 20 నిమిషాల తర్వాత, తేలికపాటి షాంపూతో మీ జుట్టును కడగాలి.

**రోజ్మేరీ ఆయిల్ మరియు గ్లిజరిన్** జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి మరియు జుట్టు రాలడాన్ని నివారించడానికి ఇది సహజమైన మార్గం. 2 కప్పుల నీటిని తీసుకోండి, కొన్ని చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ మరియు 2 టీస్పూన్ల గ్లిజరిన్ జోడించండి. స్ప్రిట్జర్ బాటిల్‌లోకి మార్చండి మరియు దానిని తలపై పూయండి. వెడల్పాటి పంటి దువ్వెనతో జుట్టును దువ్వండి. షాంపూ ఉపయోగించకుండా ఒక గంట తర్వాత మీ జుట్టును కడగాలి. జుట్టు పెరుగుదలను వేగవంతం చేయడానికి వారానికి రెండు లేదా మూడు సార్లు ఇలా చేయండి.

గ్లిజరిన్, తేనె, గుడ్డు, ఆముదం, కొబ్బరి నూనె మరియు ఆలివ్ ఆయిల్ మాస్క్ డ్రై మరియు డ్యామేజ్డ్ హెయిర్‌కి ఇది పోషకమైన హెయిర్ మాస్క్. 2 టేబుల్ స్పూన్ల ఆముదం, 2 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె, 1 టీస్పూన్ గ్లిజరిన్, 1 గుడ్డు మరియు 1 టీస్పూన్ తేనె మిక్స్ చేసి తలకు మరియు జుట్టుకు పట్టించాలి. ఒక గంట తర్వాత, తేలికపాటి షాంపూతో మీ తలను బాగా కడగాలి.

# ఈ సీడ్స్ తింటే రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది




నేటి కాలంలో చాలా మంది గుండె సమస్యలతో బాధపడుతున్నారు. వీటితో పాటు షుగర్, బీపి అదనం. వీటన్నింటికి కారణం రక్తపోటు పెరగడమే. కొలెస్ట్రాల్ కంట్రోల్ లేకుండా పెరిగితే ఈ సమస్యలు వస్తాయి. అయితే, ఈ సమస్యకి చెక్ పెట్టాలంటే హెల్దీ లైఫ్‌స్టైల్‌తో పాటు మన డైట్‌లో కొన్ని ఫుడ్స్‌ని యాడ్ చేయాలి.

**బాదం..** బాదంలోని గొప్ప గుణాల కారణంగా వీటిని చాలా మంది తింటూనే ఉంటారు. ఇందులో ప్రోటీన్‌తో పాటు ఫైబర్, హెల్దీ ఫ్యాట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్ అయి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఇది గుండెకి మంచిది.

**పొద్దుతిరుగుడు గింజలు..** ఇంట్లో చాలా మంది వంటకి సన్‌ఫ్లవర్ ఆయిల్ వాడతారు. ఇది గుండెకి చాలా మంచిది. పొద్దుతిరుగుడు గింజల్లో మొక్కల స్టెరాల్స్, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేస్తాయనడంలో సందేహం లేదు.

**నువ్వులు..** నువ్వుల్లో రెండు రకాలు ఉంటాయి. తెల్లనువ్వులు, నల్ల నువ్వులు. ఇందులో ఫైబర్, ప్లాంట్ బేస్డ్ స్టెరాల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది మనలోని చెడు కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేస్తాయి. దీంతో పాటు గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.

**గుమ్మడి గింజలు..** చాలా మంది గుమ్మడికాయని తింటారు. అందులోని గింజలని మాత్రం వదిలేస్తారు. కానీ, ఇందులోని గుణాలు చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా చేస్తాయి. కాబట్టి, వీటిని కూడా తినొచ్చు.

**చియా..** వీటిలో ఫైబర్, ఆల్ఫాలినోలిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది మన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. దీంతతో గుండె సమస్యలు తగ్గిపోతాయి.

**అవిసెలు..**

అవిసెల్లో ఆల్ఫాలినోలిక్ యాసిడ్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి మన రకత్తంలో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. వీటి వల్ల హెల్దీ కణాలు పెరిగి మంచి కొలెస్ట్రాల్ కూడా పెరుగుతుంది.

# రాత్రిపూట అలర్జీలు పెరుగుతున్నాయా?



అలెర్జీకి నిర్దిష్ట సీజన్ లేదు, కానీ వేసవిలో బలమైన సూర్యకాంతి మరియు తేమ కారణంగా, అలెర్జీ కేసులు గణనీయంగా పెరుగుతాయి. ఈ సీజన్‌లో, గాలి తేలికగా ఉంటుంది మరియు వేగంగా కదులుతుంది, దీని కారణంగా పుప్పొడి, దుమ్ము, నేల మరియు ఇతర కాలుష్య కారకాలు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి పెద్ద పరిమాణంలో తీసుకువెళతాయి. వాటి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి ఏమి చేయాలి మరియు ఏమి చేయకూడదో ఇక్కడ తెలుసుకోండి.

అలర్జీ అనేది మీరు ఏదైనా తిన్నప్పుడు, తాగినప్పుడు, పీల్చినప్పుడు మీకు అనారోగ్యంగా అనిపించే పరిస్థితి. ఒక వ్యక్తి తన రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్నప్పుడు ఏదైనా శరీరానికి హానికరం అని విశ్వసించినప్పుడు వారికి అలెర్జీ ఉంటుంది. ఇది కళ్ళు, ముక్కు, గొంతు, ఊపిరితిత్తులు, చర్మం లేదా జీర్ణవ్యవస్థపై పనిచేస్తుంది. కొంత మందికి రాత్రి సమయంలో ఎక్కువగా అలర్జీకి గురి అవుతుంటారు. అలా ఎందుకు జరుగుతుంది. దీన్ని నివారించే మార్గాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

**ఇది జన్యుపరమైనది:** కొంతమంది వ్యక్తులు అలెర్జీలకు సులభంగా బాధితులు, ఎందుకంటే వారు అలెర్జీ కారకాలకు సహజంగానే సున్నితంగా ఉంటారు. అబ్బాయిలకు జన్యు పరంగా అమ్మాయిల కంటే అలెర్జీలు ఎక్కువగా ఉంటాయి.

**ఆస్తమా ఎలర్జీ వల్ల వస్తుంది:** అలర్జీల వల్ల వచ్చే ఆస్తమా సర్వసాధారణం, కానీ అలర్జీని కలిగించే పదార్థాలు కాకుండా, అనేక ఇతర అంశాలు కూడా ఆస్తమాకు కారణం కావచ్చు.

**ఎలాంటి అలర్జీలు?** అనేక ఆహారాలు, రసాయనాలు, దుమ్ము మరియు పూల పుప్పొడి అలెర్జీలకు కారణం కావచ్చు. అలెర్జీకి కారణమయ్యే పదార్థాన్ని బట్టి అనేక రకాల అలెర్జీలు ఉన్నాయి.

**ఆహార అలెర్జీ:** భారతదేశంలో, 3 శాతం మంది పెద్దలు మరియు 6 నుండి 8 శాతం మంది పిల్లలు ఆహార అలెర్జీల బారిన పడుతున్నారు. చాలా మందికి గోధుమలు, రై, మిల్లెట్, చేపలు, గుడ్లు, వేరుశెనగలు, సోయాబీన్ పాల ఉత్పత్తులు, డ్రై ఫ్రూట్స్ మొదలైన వాటికి అలెర్జీ ఉంటుంది. అయితే వంకాయ, దోసకాయ, లేడీ వేలు, బొప్పాయి మొదలైన వాటితో కూడా అలెర్జీ కేసులు కనిపించాయి.

**లక్షణాలు ఏమిటి:** వాంతులు మరియు విరేచనాలతో సమస్యలు ఉన్నాయి. ఆకలి లేకపోవడం. నోరు, గొంతు, కళ్ళు, చర్మంలో దురద. కడుపు నొప్పి మరియు తిమ్మిరి. రక్తపోటు తగ్గుదల.

**ఎలా నివారించాలి:** ఒక వ్యక్తి తనకు అలర్జీ కలిగించే వాటికి దూరంగా ఉండాలి. మీరు ఇంటి బయట ఆహారాన్ని తిన్నప్పుడు, ఆహారంలో అలెర్జీ కారకాలు లేవని నిర్ధారించుకోండి.

**కడుపు అలెర్జీ:** జంతువుల లాలాజలం, చనిపోయిన చర్మం, బొచ్చు మరియు మూత్రంలో ఉండే ప్రొటీన్లను అలర్జీ కారకాలు అంటారు. ఇది అలెర్జీకి కారణం కావచ్చు. జంతువుల బొచ్చు కూడా పుప్పొడి, దుమ్ము మరియు ఇతర అలెర్జీ కారకాలతో నిండి ఉంటుంది, దీని కారణంగా అలెర్జీలు మరింత తీవ్రమవుతాయి.

**లక్షణాలు ఏమిటి:** కనురెప్పలు మరియు ముక్కు యొక్క చర్మం ఎర్రగా, వాపు మరియు దురదగా మారుతుంది.

**ఎలా నివారించాలి:** పెంపుడు జంతువుతో ప్రత్యక్ష పరిచయం తర్వాత సబ్బుతో మీ చేతులను కడగాలి. అటువంటి జంతువును క్రమం తప్పకుండా స్నానం చేయండి.

**దుమ్ము అలెర్జీ:** ఒక అంచనా ప్రకారం, అలెర్జీ బాధితుల్లో దాదాపు 80 శాతం మంది దుమ్ముతో అలర్జీ కలిగి ఉంటారు.

**లక్షణాలు ఏమిటి:** కళ్లు ఎర్రగా, దురదగా, నీరుగా మారతాయి. ముక్కు కారడం, దురద, గురక శబ్దాలు.

**ఎలా నివారించాలి:** నిర్మాణ స్థలాలకు వెళ్లడం మానుకోండి. అలాంటి వారు రెండు సార్లు గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి.

**అలెర్జీ కారకాలు:**

**ఆహార పదార్థాలు:** పాల ఉత్పత్తులు, వేరుశెనగలు, మొక్కజొన్న, గుడ్డు, చేపలు, సోయాబీన్, గింజలు మొదలైనవి.

**మందులు:** టెట్రాసైక్లిన్, పెన్సిలిన్, డిలాంటిన్, సల్ఫోనామైడ్స్. పర్యావరణ కారణాలు: పుప్పొడి, ఫంగస్, దుమ్ము, తేమ మొదలైనవి. పెంపుడు జంతువులు: కుక్కలు మరియు పిల్లులతో సహా వివిధ పెంపుడు జంతువులు. రసాయనాలు: కోబాల్ట్, నికెల్, క్రోమియంతో సహా అనేక రసాయనాలు.

**రాత్రి పూట అలర్జీని నివారించే మార్గాలు:** వాతావరణం మారినప్పుడు జాగ్రత్తగా ఉండండి. సరైన సమయంలో అలర్జీ మందులను తీసుకోండి. లక్షణాలు తీవ్రంగా ఉంటే, మీ వైద్యుడిని సంప్రదించకుండా ఔషధం యొక్క మోతాదును పెంచవద్దు. ఇంట్లో మరియు కారులో ఎయిర్ కండీషనర్ ఉపయోగించండి. రద్దీగా ఉండే లేదా రద్దీగా ఉండే ప్రదేశాలలో మాస్క్ ఉపయోగించండి. నిద్రవేళకు ముందు మీ జుట్టును క్రమం తప్పకుండా కడగాలి, తద్వారా దాని నుండి అలెర్జీ కారకాలు తొలగించబడతాయి. ఇంటి బయట మాత్రమే బూట్లు తీయండి.

వేసవిలో కారు తలుపులు, కిటికీలు మరియు అద్దాలు ఎక్కువగా తెరిచి ఉంచడం ద్వారా, అలెర్జీకి కారణమయ్యే విషయాలు మీకు సులభంగా చేరుతాయి. అందువల్ల, కర్టెన్లు మూసివేయండి లేదా తలుపులు మూసివేయండి. ఆస్తమాను చలికాలం వ్యాధిగా భావించి ఈ సీజన్‌లో మందులు వేసుకోవడంలో అశ్రద్ధ చేయకండి. వాతావరణం మారిన వెంటనే, ఏసీని ఉపయోగించే ముందు దాన్ని పూర్తిగా శుభ్రం చేయండి.

# టీలో కాస్తా ఉప్పు వేసి చేస్తే ఈ లాభాలన్నీ అందుతాయి



చాలా మంది ఉదయాన్నే బెడ్ కాఫీ లేదా టీ తాగడం అలవాటు. కొంతమందికి ఇది లేనిదే పొద్దు గడవదు. ఇది అందరి ఇళ్ళలో సర్వసాధారణం. చాలా మంది టీ, కాఫీలు అంటే అంతగా ఇష్టపడతారు.

**టీ..** మన ఇంటికి ఎవరైనా వచ్చినా, మనం ఎవరింటికి వెళ్ళినా చాలా మంది చేసే మొదటి పని.. టీ లేదా కాఫీని ఇవ్వడం. దీనిని టీ చేయడానికి చాలా మంది టీ పొడి, షుగర్ వేస్తారు. కానీ, టీ చేసేటప్పుడు చిటికెడు ఉప్పు కూడా వేయడం నేడు వైరల్‌గా మారింది. ఇది టీ రుచిని అమాంతం పెంచుతుంది. దీని వల్ల హెల్త్ బెనిఫిట్స్ కూడా ఉన్నాయి.

**ఉప్పులోని పోషకాలు..** చిటికెడు ఉప్పులో మనకి ఎన్నో పోషకాలు అందుతాయి. ఇందులో మెగ్నీషియం, సోడియం, కాల్షియం, పొటాషియం అందుతాయి. ఇవి మన మొత్త బాడీకి పోషకాలని బ్యాలెన్స్ చేస్తాయి.

**మైగ్రేన్..** టీలో ఉప్పు కలిపి తాగితే మైగ్రేన్ తలనొప్పి, దానికి సంబంధించిన చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు అదుపులో ఉంటాయి. ఇది మన బ్రెయిన్ హెల్త్‌ని కాపాడడమే కాకుండా మన బాడీలోని అవయవాల పనితీరుని మెరుగ్గా చేస్తుంది.

**చర్మానికి మేలు..** మీరు టీని తయారుచేసేటప్పుడు చిటికెడు ఉప్పు కలిపితే మన బాడీలో జింక్ పరిమాణం పెరుగుతుంది. ఇది చర్మాన్ని పునరుద్ధరించడమే కాకుండా స్కిన్‌టోన్‌ని మెరుగ్గా చేస్తుంది. దీని వల్ల మొటిమలు రాకుండా ఉంటాయి. చర్మ మెరుపుని కాపాడుతుంది.

**నీటి కంటెంట్..** ఎండాకాలంలో మనకి విపరీతమైన చెమటలు పడుతాయి. దీని వల్ల మన బాడీలోని ఎలక్ట్రోలైట్స్ బయటికి వెళ్ళిపోతాయి. ఓ గ్లాసు టీలో కాస్తా ఉప్పు, పంచదార కలిపి తాగితే కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ తిరిగి అందుకోవచ్చు. మన బాడీలోని నీటి శాతాన్ని బ్యాలెన్స్ చేయడానికి హెల్ప్ చేస్తుంది.

**జీర్ణశక్తి..** చాలా మంది ప్రజలు జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి ప్రధాన కారణం అజీర్ణం, తిన్న ఆహారం జీర్ణమవ్వకపోవడం వల్ల ఆకలి అనిపించదు. మన జీర్ణవ్యవస్థలో ఉప్పు కీ రోల్ పోషిస్తుంది. మనం తిన్న ఆహారం జీర్ణమవ్వడానికి అవసరమైన జీర్ణరసాలను ఉత్పత్తి చేయడంలో ఉప్పు హెల్ప్ చేస్తుంది.

**ఇమ్యూనిటీ..** సీజనల్ సమస్యలని దూరం చేయడంలో ఉప్పు ముందుంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఎన్నో హెల్త్ ప్రాబ్లమ్స్ దూరమవుతాయి. దీని వల్ల ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. మనం తయారుచేసుకునే టీలో కాస్తా ఉప్పు వేసి తాగితే చాలా ఇన్ఫెక్షన్స్ నుండి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

**రుచి పెరగడం..** మీరు తయారు చేసిన టీలో ఉప్పు కలిపితే రుచి పెరుగుతుంది. ఉప్పులోని గుణాలు చేదుని బ్యాలెన్స్ చేస్తాయి. కేవలం టీ మాత్రమే కాదు, సాధారణ టీలో కూడా ఉప్పుని వాడితే టీ రుచి పెరుగుతుంది. ఇలా చేస్తే టీ రుచి ఎక్కువ అవుతుంది. కాబట్టి, ఈ టీని ఎక్కువగా ఆస్వాదించొచ్చు.

# తేనెలో ఊరబెట్టిన ఉసిరికాయలు పరగడుపున తింటే?



తేనె. దీనివల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్న సంగతి తెలిసిందే. అలాగే ఉసిరి కాయల వల్ల కూడా అనేక రకాల ఆరోగ్యకరమైన ఫలితాలు లభిస్తాయి. ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. నీడలో ఆరబెట్టిన ఉసిరికాయలను తేనెలో ఊరబెట్టి వాటిని ఉదయాన్నే పరగడుపున తీసుకోవాలి. ఇలా తేనె, ఉసిరికాయ మిశ్రమాన్ని తయారుచేసి తీసుకోవడం వల్ల లివర్ సమస్యలు దూరమవుతాయి. జాండిస్ వంటి వ్యాధులు ఉంటే అవి త్వరగా నయం అవుతాయి. శరీరంలో ఉన్న వ్యర్థ పదార్థాలను బయటికి పంపడంలో లివర్ మరింత చురుగ్గా పనిచేస్తుంది. తేనె, ఉసిరి మిశ్రమాన్ని క్రమం తప్ప కుండా తీసుకుంటుంటే చర్మపు ముడతలు తగ్గి యవ్వనంగా కనిపిస్తుంది. తేనె, ఉసిరి మిశ్రమం తీసుకుంటుంటే ఆస్తమా నుంచి ఉపశమనం లభిస్తుంది. తేనె, ఉసిరితో దగ్గు, జలుబు, గొంతు ఇన్‌ఫెక్షన్ వంటి వ్యాధులు నయమవుతాయి. తేనె, ఉసిరి మిశ్రమం వల్ల శరీరంలో ఉన్న కొవ్వు కరిగి అధికంగా ఉన్న బరువు తగ్గుతారు.

# అధిక రక్తపోటు అశ్రద్ధ చేస్తే కలిగే దుష్ఫలితాలు ఏంటో తెలుసా?



అధిక రక్తపోటు పైకి ఎలాంటి లక్షణాలు లేకుండనే లోలోపల తీవ్ర అనర్థాలకు దారితీస్తుంది. కళ్ల నుంచి కాళ్ల వరకు అన్ని అవయవాలను దెబ్బ తీస్తుంది. అధిక రక్తపోటు మూలంగా కళ్లలోని సూక్ష్మ రక్తనాళాలు దెబ్బతిని కంటిచూపు తగ్గిపోవచ్చు. గుండె మరింత బలంగా పనిచేయాల్సి రావటం వల్ల గుండె పెద్దగా అవ్వచ్చు. దీంతో శరీరానికి తగినంత రక్తాన్ని సరఫరా చేయలేక గుండె చేతులెత్తేయొచ్చు. రక్తనాళాల్లో పూడికలు తలెత్తటం వల్ల కాళ్లకు రక్తసరఫరా తగ్గుతుంది. దీంతో నడుస్తున్నప్పుడు నొప్పి, నీరసం తలెత్తొచ్చు. మెదడులోని రక్తనాళాలు దెబ్బతినొచ్చు. బలహీనపడొచ్చు. దీంతో రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడొచ్చు, చిట్లిపోయి రక్తం లీక్ కావొచ్చు. ఫలితంగా పక్షవాతం ముంచుకు రావొచ్చు. రక్తనాళాల లోపలి మార్గం కుంచించుకుపోవటం వల్ల జననాంగాలకు రక్త సరఫరా తగ్గుతుంది. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాలు దెబ్బతిని లోపలి మార్గం మూసుకుపోవచ్చు. దీంతో గుండె కండరానికి రక్తసరఫరా తగ్గి గుండెపోటు రావొచ్చు. మూత్రపిండాల చుట్టూరా ఉండే రక్తనాళాలు దెబ్బతినటం వల్ల రక్తాన్ని వడపోసే ప్రక్రియ అస్తవ్యస్తమవుతుంది. చివరికి కిడ్నీ వైఫల్యానికి దారితీస్తుంది.

# సర్క్యులర్ ను తక్షణం ఉపసంహరించుకోవాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉక్కునగరంలో నివసిస్తున్న ఉక్కునగర వాసులపై విద్యుత్ భారాన్ని వేసే సర్క్యులర్‌ను తక్షణం ఉపసంహరించుకోవాలని 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట పెంచిన విద్యుత్ చార్జీల సర్క్యులర్ ను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ తో ధర్నా నిర్వహించారు.

దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు మాట్లాడుతూ యాజమాన్యం ఏకపక్షంగా ఉక్కునగర వాసులపై అనేక భారాలను మోపుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. అలాగే ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించకుండా ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన వివరించారు. నేడు ఉక్కు పరిశ్రమను పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేయకుండా నాసిరకమైన బొగ్గును కొనుగోలు చేసి పరిశ్రమను అదానీ,అంబానీలకు కట్టబట్టే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను సమర్థిస్తున్న ఉక్కు యాజమాన్యం తన వైఖరిని మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు.

స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ యాజమాన్యం ఇచ్చిన సర్క్యులర్ పై గుర్తింపు యూనియన్ తో సంప్రదించారా అని ఆయన ప్రశ్నించారు. యాజమాన్యం ఇంత ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుంటే గుర్తింపు యూనియన్ నిమ్మకు నిరత్తినట్టుగా వ్యవహరించడం దుర్మార్గమని ఆయన అన్నారు. అనాడు ఐ ఎన్ టి యు సి కార్మికుల ఒక హక్కుగా ఉన్న హెచ్ఆర్ఏ పై అనుచిత నిర్ణయం తీసుకుందని, దాని ప్రభావంతో కార్మికులు తీవ్ర నష్టానికి గురిఅయ్యారని ఆయన గుర్తు చేశారు. యాజమాన్యం తక్షణం ఈ సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ ఇప్పటికే నూతన వేతనాలు అమలు చేయక కార్మికులు చాలీచాలని జీతాలతో తమ జీవనాన్ని గడుపుతున్నారని, వీరిపై విద్యుత్ భారాలు మోపడం ద్వారా మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన వివరించారు. కార్మికులకు జీతాలు పెంచకుండా అనేక సర్క్యులర్ ద్వారా యాజమాన్యం కార్మిక హక్కులను హరిస్తే తర్వాత జరిగే పరిణామాలకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్, స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, కృష్ణమూర్తి, కిమోతి బాబు, రాజు, మహేష్, మిత్రపక్షాల నాయకులు శ్రీనివాస్ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి చేరిన కొబ్బరితోట జనసేన కార్యకర్తలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దక్షిణంలో జనసేన, టిడిపి కూటమి పరాజయం తప్పదని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ వ్యతిరేకించారు. ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో 34 వార్డు గాలి పార్వతి ఆధ్వర్యంలో సుమారు 50 మంది కొబ్బరి తోట జనసేన యువత, స్థానికులు వైఎస్ఆర్సిపిలో చేరారు. వారికి వాసుపల్లి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఏటువంటి కష్టం వచ్చినా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం, ఇక్కడ స్థానికంగా వాసుపల్లి గణేష్ కుమార్, బొత్స ఝాన్సీ అండగా ఉంటుందన్నారు. అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి మళ్లీ జననేతను అఖండ మెజార్టీతో ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారిలో కే. ధర్మ, కే .రాము, పారి పిల్లి, కే నూకరాజు, సిహెచ్ నాగేశ్వరరావు, ఎల్ నూకరాజు, కే అప్పలరాజు కే సతీష్ తదితరులున్నారు.

## ఏప్రిల్ 29 నుండి ఉచిత సమ్మర్ క్యాంపులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారు ఏప్రిల్ 29 సోమవారం నుండి ఉదయం 10 నుండి 12 గంటల వరకు ఉచిత సమ్మర్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కూడా సంస్థ వారు ఉచిత సమ్మర్ క్యాంపు లు నిర్వహించడం జరుగుతుంది ,అలాగే ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో భగవద్గీత అధ్యయనం, దైవ సంకీర్తన, కోలాటం, పురాణ ఇతిహాసాల అధ్యయనం మొదలైనవి ఈ సమ్మర్ క్యాంపులో నేర్పించబడతాయని, ఈ సమ్మర్ క్యాంపులు విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని ప్రెస్ మీట్ పెట్టి, ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో సత్తిబాబు, సంస్థ కోశాధికారి పైడిరాజు, ఎల్లాజీ, మరియు వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ అందరివాడు

### పద్మవిభూషణ్ తో పెరిగిన ప్రతిష్ట - అభిమానులు ఆధ్వర్యంలో సంబరాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి ప్రజల గుండెల్లో ఎనలేని అభిమానం సంపాదించారని , ఆయన అందరివాడని ఉపకార్ సేవా సంస్థ ట్రస్ట్ ఛైర్మన్ , సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు కొనియాడారు. బుధవారం రాత్రి పౌర గ్రంథాలయంలో చిరంజీవి విశ్వకళాపరిషత్ ఆద్వర్యంలో పద్మవిభూషణ్ అవార్డు అందుకున్న సందర్భంగా మెగా సంగీత విభావరి, అభినందన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అచ్యుతరావు మాట్లాడుతూ చిరంజీవి కళాపరిషత్ పేరిట అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. నగరంలో కళాకారు లకు తమ వంతు చేయూతనంది స్తున్నామన్నారు. 9 సినిమాలు నిర్మిస్తుండగా అందులో స్థానిక కళాకారులకే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. తన పరిధి మేరకు సాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. గౌరవ అతిథిగా హాజరైన సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, విశాఖ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ చిరంజీవిని అందరివాడిగానే చూడాలన్నారు. ఆయన ఏ ఒక్క కులానికి , మతానికి పరిమితం చేయకూడదన్నారు. కళాపరిషత్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమన్నారు. కళాపరిషత్ అధ్యక్షులు గెంబలి జగదీష్ మాట్లాడుతూ పద్మవిభూషణ్ స్వీకరించిన మెగాస్టార్ ధన్యుడన్నారు. ఆయన పుట్టినరోజుతో పాటు ముఖ్య సందర్భాల్లో తాము అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. తాము అనేక మందికి సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షురాలు విజయరమణితో పాటు అనేక మంది కళాకారులు, మెగాస్టార్ అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.

## ఎన్నికల సాధారణ పరిశీలకులుగా హనిష్ చాబ్ర

### గజపతినగరం, నెల్లిమర్ల, విజయనగరం నియోజకవర్గాల ఫిర్యాదుల కోసం 9550224904 సంప్రదించాలి

**విజయనగరం:** గజపతినగరం, నెల్లిమర్ల, విజయనగరం నియోజక వర్గాల పరిశీలనకు ఎన్నికల పరిశీలకులుగా హనిష్ చాబ్ర కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. గురువారం నుండి 9550224904 ఫోన్ నెంబర్ నందు అందుబాటు లో ఉంటారని ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు , సమాచారం కోసం , ఎన్నికల కు సంబంధించి పోటీలో నున్న భ్యర్థుల ఎన్నికల కోడ్ ఉల్లంఘన , నగదు, మద్యం పంపిణీ తదితర అంశాల పై ఫిర్యాదులను తగు ఆధారాలతో, ఫోటోగ్రాఫ్ , లేదా వీడియో , వాయిస్ మెసేజ్ ద్వారా ఫిర్యాదు దారు కాంటాక్ట్ నెంబర్ , అడ్రస్ తో సహా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు సాధారణ పరిశీలకులు కలెక్టర్ కార్యాలయం లో ఉదయం 10.30 నుండి 11.30 వరకు అధికారికంగా ప్రజలను కలిసేందుకు అందుబాటు లో ఉంటారని తెలిపారు.

## కంట్రోల్ రూంను సందర్శించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు హనిష్ చాబ్ర



**విజయనగరం:** గజపతినగరం, నెల్లిమర్ల, విజయనగరం నియోజక వర్గాల ఎన్నికల పరిశీలకులు హనిష్ చాబ్ర గురువారం ఎన్నికల కంట్రోల్ రూం ను, మీడియా కేంద్రాన్ని సందర్శించారు. కంట్రోల్ రూం లో ఏర్పాటు చేసిన వాహనాల జి పి ఎస్, చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సి సి కెమెరాల లైవ్ కార్యక్రమాలను, మీడియా మానిటరింగ్ , ఎం సి సి , సి విజిల్, 24/7 ఫిర్యాదుల విభాగం, సోషల్ మీడియా పర్యవేక్షణ , రిపోర్ట్స్ విభాగాలను తనిఖీ చేసారు. అన్ని విభాగాల నుండి చేస్తున్న కార్యక్రమాల వివరాల నివేదికలను సమర్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం మీడియా సెంటర్ ను సందర్శించారు. ఎం సి ఎం సి ద్వారా జారీ చేస్తున్న అనుమతుల పై ఆరా తీసారు. పెయిడ్ న్యూస్, ప్రకటనలను అభ్యర్థుల ఖాతాల్లో వేయాలని సూచించారు. పరిశీలకుని వెంట డి.ఆర్.ఓ అనిత, సి పి ఓ బాలాజీ, డి.ఐ.పి.ఆర్.ఓ రమేష్ ,కంట్రోల్ రూం అధికారులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద మలేరియా అవగాహన ర్యాలీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ జిల్లాలో మలేరియా కేసుల గణనీయంగా తగ్గుముఖం పట్టాయని జీరో మలేరియా దిశగా అడుగులు వేస్తున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం బుల్లయ్య కాలేజీ సమీపంలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద మలేరియా అవగాహన ర్యాలీ , మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో పెరిగిన అవగాహన, సిబ్బంది చేపట్టిన యాంటీ లార్వా ఆపరేషన్తో జిల్లాలో మలేరియా కేసులు బాగా తగ్గాయని తెలిపారు. ప్రస్తుతం జీరో మలేరియా దిశగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకి వెళు న్నట్టు చెప్పారు. ఈ దశలో ప్రతి ఒక్కరూ దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, ఫ్రైడే డ్రైడేలో భాగంగా ప్రతి శుక్రవారం ఇంటిలో నీటిని నిలవలు చేసే గోళాలు, కుండీలు , డ్రమ్ములు, సంపులు , ట్యాంకులు శుభ్రపరిచి మరల నీళ్లు పట్టుకుని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తద్వారా దోమల పెరుగుదలను నియంత్రించి మలేరియా, డెంగు జ్వరాలను అరికట్టవచ్చని తెలిపారు . జోనల్ మలేరియా అధికారిని డాక్టర్ శాంతి ప్రభ మాట్లాడుతూ అనకాపల్లి, అల్లూరి జిల్లాలలో స్వల్పంగా మలేరియా కేసులు నమోదు అవుతున్నాయని , విశాఖ విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో మలేరియా కేసులు బాగా తగ్గాయని తెలిపారు . ఒకప్పుడు ఉధృతంగా ఉన్న మలేరియా దశ నుంచి, ప్రస్తుతం జీరో మలేరియా దశకు చేరుకున్నామని తెలిపారు . అధికారులు సిబ్బంది కృషితో మలేరియాను పూర్తిగా అరికట్టే దిశగా పయనిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారిని తులసి , సబ్ యూనిట్ ఆఫీసర్ నగేష్ పట్నాయక్, శ్రీనివాసాచార్యులు ఎంపీహెచ్వో శేషుబాబు, జీవీఎంసీ సూపర్వైజర్ శ్రీనివాసరావు, జిల్లా మలేరియా విభాగం సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు , స్వర్ణ భారతి యూపీహెచ్‌సీ వైద్యాధికారి, సిబ్బంది జీవీఎంసీ యాంటీ లార్వా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం నేడు (26 ఏప్రిల్)




ఆవిష్కరణలు మరియు సృజనాత్మకతను పెంపొందించడంలో మేధో సంపత్తి హక్కుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు ఏటా ఏప్రిల్ 26న ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవాన్ని జరుపుకుంటారు.

ప్రపంచ మేధో సంపత్తి అభివృద్ధి చేయడానికి మరియు ప్రపంచాన్ని మరింత స్థిరమైన భవిష్యత్తుకు మార్చడంలో సహాయపడటానికి మెరుగైన పరిష్కారాలను అందించ డానికి యువత యొక్క అపారమైన సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది.

ఈ సంవత్సరం ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం యొక్క థీమ్ "ఐపి మరియు యువత: మెరుగైన భవిష్యత్తు కోసం ఆవిష్కరణ" మరియు యువత యొక్క సృజనాత్మకతను జరుపుకుంటుంది.

యువకులు తమ శక్తి, ఆవిష్కరణ, ఉత్సుకత మరియు ఊహలను ఉపయోగించి ఉజ్వల భవిష్యత్తు కోసం మార్గనిర్దేశం చేసేందుకు కొత్త ఆవిష్కరణల సవాలును ఎదుర్కొంటున్నారు.

వినూత్నమైన, చురుకైన మరియు సృజనాత్మక మెదళ్ళు మరింత వినూత్నమైన మరియు స్థిరమైన భవిష్యత్తు వైపు వెళ్లడానికి అవసరమైన సంస్కరణల అమలులో సహాయం చేస్తున్నాయి.

మేధో సంపత్తి హక్కులు రేపటి యువకులు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడంలో ఎలా సహాయపడతాయో తెలుసుకోండి.

సెప్టెంబరు 1998లో ప్రపంచ మేధో సంపత్తి సంస్థ యొక్క సభ్య దేశాల అసెంబ్లీలో చేసిన ప్రకటనలో, నేషనల్ అల్జీరియన్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇండస్ట్రియల్ ప్రాపర్టీ యొక్క డైరెక్టర్ జనరల్ ఏప్రిల్ 7, 1999న ఒక ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి అంతర్జాతీయ మేధో సంపత్తి దినోత్సవాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

విస్తృత సమీకరణ మరియు అవగాహన కోసం, ఆవిష్కరణ యొక్క ప్రమోషనల్ అంశానికి ప్రాప్యత మరియు మేధో సంపత్తిని ప్రమోటర్ల విజయాలు.

ఆగస్టు 9, 1999న, ప్రపంచ మేధో సంపత్తి సంస్థకు చెందిన చైనా ప్రతినిధి బృందం మేధో సంపత్తి రక్షణపై అవగాహన పెంచడానికి, ప్రపంచవ్యాప్తంగా మేధో సంపత్తి రక్షణ ప్రభావాన్ని విస్తరించడానికి, దేశాలను ప్రచారం చేయడానికి మరియు ప్రాచుర్యం పొందేలా ప్రోత్సహించడానికి "ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం" ఏర్పాటును ప్రతిపాదించింది.

మేధో సంపత్తి రక్షణ చట్టాలు మరియు నిబంధనలు, మేధో సంపత్తి హక్కులపై ప్రజల చట్టపరమైన అవగాహనను మెరుగుపరచడం మరియు ఆవిష్కరణ-ఆవిష్కరణ కార్యకలాపాలను ప్రోత్సహించడం.తరువాత అక్టోబర్ 1999లో, జనరల్ అసెంబ్లీ నిర్దిష్ట రోజును ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవంగా గుర్తించే ప్రతిపాదనను ఆమోదించింది.

# పేదరిక నిర్మూలన జగనన్న తోనే సాధ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పేదలకు డిగ్నిటీ, డీసెంట్ లైఫ్ అందిస్తూ పేదరిక నిర్మూలనకి కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎంగా చేసుకోవాలని దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. కార్పొరేటర్ అల్ల లీలావతి, అల్ల శ్రీను ఆధ్వర్యంలో 42వ వార్డు లో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. మండుటెండను కూడా లెక్క చేయకుండా జనసంద్రోహం ప్రచారానికి కదిలి వచ్చారు. ప్రతి ఓటర్ ను "వాసుపల్లి" అభ్యర్థిస్తూ 42 వార్డులో రైల్వే న్యూ కాలనీ ఆర్చ్ వినాయక ఆలయం వద్ద పూజలు చేసి కదిలారు. ప్రత్యేకంగా ముస్లింలు వాసుపల్లి చేసిన సేవలు ప్లకార్డులతో ప్రదర్శిస్తూ ప్రచారం చేశారు. ముందుగా 42వ వార్డు అల్ల శ్రీను తో కలిసి, వార్డు ఇన్చార్జి సకలబత్తుల ప్రసాద్, వైజాగ్ పటం క్లబ్ పాత్రుడు, డైరెక్టర్ నాగామణి, ఇతర నాయకులు వైసిపి రంగుల భారీ గజమాల తో వాసుపల్లి కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ 42 వార్డు వైసీపీ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం మళ్లీ అందలం ఎక్కిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వార్డులో ప్రజలనుండి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. కోట్లాది రూపాయలతో పాత పట్టణం ఆధునీకరణ, కొత్త హంగులు పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మిగిలిన పేదలకు ఇళ్ళు, దక్షిణ పాతపట్టణంకి పూర్తిగా రూపురేఖలు మారుతాయన్నారు.

ఎంపీ బొత్స ఝాన్సీ ని, ఎమ్మెల్యేగా తనకి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలనీ వాసుపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి నేతలు జయలక్ష్మి, వెన్ని ల వెంకటేష్, గణేష్, చిన్ని, శివ, జయమ్మ, గౌరీ, తదితరులున్నారు.

## శ్రీ చంద్రశేఖర సరస్వతీ విశ్వ మహావిద్యాలయం, (డీమ్డ్ యూనివర్సిటీ), కాంచీపురం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 28వ తేదీ ఆదివారం, సాయంత్రం 5 గంటలనుండి, విశాఖపట్నం, డైమెండ్ పార్క్ వద్ద గల కంచికామకోటి శంకర మఠం సభా వేదిక యందు ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని ఆ పై చదువుల కోసం అనగా డిగ్రీ, ఇంజనీరింగ్, పోస్టు గ్రాడ్యుయేషన్ వంటి వివిద కోర్సులలో చేరాలని, ఎటువంటి డోనేషన్లు, మేనేజ్మెంట్ కోటా లేకుండా ఉన్నతమైన ఏ ఏ కోర్సులో చేరితే భవిష్యత్ లో మంచి ఉపాధి అవకాశాలకు అవకాశం ఉంటుంది అనే అంశాలపై “”ఇంట్రాక్షన్ విత్ వైస్ ఛాన్సలర్”” కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా!! జి.శ్రీనివాస్, యూనివర్సిటీ డీన్ కె.వి. రమణ, అడ్మిషన్స్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ డా!! నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారు.

యూనివర్సిటీ లో కోర్సులు, ఎడ్యుకేషన్ ఫీస్, హాస్టల్ ఫీస్, వసతులు, సౌకర్యాలు, ప్లేస్మెంట్స్ వంటివి వివరిస్తారు.

యూనివర్సిటీ లో అడ్మిషన్ కొరకు ఎటువంటి టాలెంట్ టెస్ట్ అవసర లేదు, ఇంటర్ మార్కుల ప్రాతిపదికన అడ్మిషన్లు ఇవ్వబడును, ఎటువంటి మేనేజ్మెంట్ కోటా సీట్లు లేదా డోనేషన్లు లేవు. కావున ఇంటర్ ఆపై విద్య అభ్యసించాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులు/తల్లిదండ్రులు యావన్మంది ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవలసిందిగా ఉత్తరాంధ్ర ప్రాంతం వారికి విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యానగర్ కాలనీ యూపీహెచ్సీ,చిన్న వాల్టర్ వైద్యాధికారి డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ గురువారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూపీహెచ్సీ పరిధిలో మలేరియా కేసులు గతంలో కంటే బాగా తగ్గాయని, ప్రస్తుతం జీరో మలేరియా దిశగా మలేరియాను నిర్మూలించాలని ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకి వెళుతుందని , ఆ దిశగా హెల్త్ సెక్రటరీలు ఏఎన్ఎంలు ఆశా వర్కర్స్ ఫ్రైడే డ్రై డేను పటిష్టంగా అమలుచేసి దోమల పెరుగుదలను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మలేరియా నివారణకు అందరి సమన్వయంతో సమిష్టి కృషి చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ మలేరియా దినోత్సవం కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.జగన్నాథరావు పాల్గొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా నివారణకు అందరి సమన్వయంతో సమిష్టి కృషి చేయాలని, సమానత్వ సాధనకోసం మలేరియా వ్యతిరేక పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.మలేరియా నియంత్రణకు దోమల వ్యాప్తిని అరికట్టడం ప్రధానమని,అందుకుగాను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని తద్వారా దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయన్నారు.మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిబ్బందికి సూచించారు.

జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే చేపట్టి జ్వర లక్షణాలున్న వారిని గుర్తించడం జరుగుతుందని,అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో మలేరియా నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, కన్సల్టెంట్ రామచంద్రుడు,అఫ్తాల్మిక్ ఆఫీసర్ నగేష్ రెడ్డి,డెమోలు యోగీశ్వరరెడ్డి, సన్యాసిరావు,వైద్యారోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి రోజాను అడ్డగించిన ఎస్ బీఐ పురం గ్రామస్థులు

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, లోక్ సభ ఎన్నికల ప్రచారంలో నేతలు బిజీబిజీగా తిరుగుతున్నారు. రాత్రీపగలు తేడా లేకుండా గ్రామాలను చుట్టేస్తున్నారు. ఇంటింటికీ వెళుతూ తమ పార్టీకే ఓటేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో నగరి ఎమ్మెల్యే, మంత్రి రోజాకు చేదు అనుభవం ఎదురైంది. బుధవారం రాత్రి మంత్రి రోజా పుత్తూరు మండలంలో ప్రచారం నిర్వహించారు. ఎస్ బీఐ పురంలో ప్రచారానికి వెళ్లగా.. స్థానిక ఎస్సీ కాలనీ ప్రజలు మంత్రిని అడ్డగించారు. గతంలో తమ సమస్యలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ రోజాను ముందుకు వెళ్లనీయలేదు. సర్దిచెప్పేందుకు చూసినా వారు వినిపించుకోకపోవడంతో చేసేదేంలేక మంత్రి రోజా వెనుదిరిగారు. ప్రచారం చేయకుండానే వచ్చేశారు.

# విజయీభవ సదస్సు విజయవంతం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** బిజెపి టిడిపి జనసేన ఉమ్మడి అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్ తలపెట్టిన విజయభవ ర్యాలీ, భారీ జన సందోహం మధ్య అనకాపల్లి పట్టణంలో విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ద్వారా ఆంధ్రప్రదేశ్ కు మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ పాలనలో భూ మాఫియా, లిక్కర్ మాఫియా, మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా ఎంతగానో వెనకబడిపోయిందని అన్నారు. ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ఆధ్వర్యం లోబుధవారం సాయంత్రం సుంకరమెట్ట జంక్షన్ నుండి వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో, జన సందోహం మధ్య నాలుగు రోడ్ల కూడలి వరకు సాగింది .తదుపరి నాలుగు రోడ్ల జంక్షన్లో నిర్వహించిన బహిరంగ సభలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణానికి మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో 3,600 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు నిర్మించారన్నారు. దక్షిణాదిలో ఐదు సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో ముందంజలో ఉండేదని ఇప్పుడు మాత్రం వైసిపి ప్రభుత్వం లో జగన్ వైఫల్యం కారణంగా చాలా వెనకబడిపోయిందని అన్నారు. ఆంధ్రపై మోడీకి ఉన్న ప్రేమ అభిమానాలతో 21 లక్షల32 వెల ఇల్లు మంజూరు చేస్తే జగన్ ప్రభుత్వం కేంద్రానికి ప్రధానిమోడీకి మంచిపేరు వస్తుందనే ఉద్దేశంతో ఇళ్లను మంజూరు చేయకుండా పేదలకు అన్యాయం చేశారని అన్నారు .అలాగే జల జీవన్ మి షిన్ కు కూడా 14వెల 334 కోట్లు మంజూరు చేస్తే తక్కువగా ఖర్చు చేసి ఆ పథకాన్ని అందరికీ అందకుండా చేశారని అన్నారు .2045 నాటికి భారతదేశం ప్రపంచంలో అన్ని రంగాల్లో నంబర్ వన్ స్థానంలో ఉండే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. సీఎం రమేష్ కు రాజ్యసభ సభ్యునిగా పనిచేసిన అనుభవం ఉందని ఇటువంటి వ్యక్తిని ఎంపీగా పంపిస్తే కేంద్ర ప్రభుత్వం తమ పూర్తి సహకారాలు అందించి ఏపీ మరియు అనకాపల్లి జిల్లా అభివృద్ధికి దోహతం చేస్తామని అన్నారు. సీఎం రమేష్ తో పాటు పార్లమెంటు పరిధిలోగల ఉమ్మడి కూటమి (జనసేన తెలుగుదేశం బిజెపి)ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాలని రాజ్ నాథ్ సింగ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కలగాలంటే ఉమ్మడి కూటమి అభ్యర్థుల విజయం ఎంతగానో అవసరమని అన్నారు. తనతో పోటీ చేసే ధైర్యం రాష్ట్రమంత్రి ముత్యాల నాయుడు కు లేకపోవడంతో తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని దీనిపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. తన సవాలను స్వీకరించి వైసిపి అభ్యర్థులతో చర్చకు రావాలని ముత్యాలనాయుడుకు సవాల్ విసిరారు. తనను ఎంపీగా గెలిపిస్తే అనకాపల్లి జిల్లాలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు నాగబాబు, ఎమ్మెల్యే ఉమ్మడి కూటమి అభ్యర్థులు కొణతాల రామకృష్ణ, చింతకాయల అయ్యన్నపాత్రుడు, బండారు సత్యనారాయణమూర్తి, అనిత సుందరపు విజయ్ కుమార్, కే ఎస్ ఎన్ రాజు,మాజీ ఎమ్మెల్సీలు దాడి వీరభద్రరావు, మాధవ్ ,మాజీ ఎమ్మెల్యే పీల గోవిందరావు సిఎం రమేష్ తనయుడు రిత్విక్ ,జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ,జిల్లా టిడిపి అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## హోరెత్తిన గడపగడపకు ప్రచారం

### ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాలతో సినీ నటుడు పృథ్వీరాజ్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అపూర్వ ప్రజాదరణతో కొణతాల తన ప్రచారం లో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. అందులో భాగంగా అనకాపల్లి స్థానిక గాంధీ నగరంలో గురువారం ఉదయం గడప గడపకు ప్రచారంలో ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ సినీ నటుడు పృథ్వీరాజ్ పాల్గొన్నారు. వీరు మొదటిగా గాంధీనగర్ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గాంధీ నగరంలో పుర వీధుల్లో ప్రచారం నిర్వహిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు గాజు గ్లాసు గుర్తు పై ఓటు వేయాలని ఎంపీ అభ్యర్థికి కమలం పువ్వుకు గుర్తు పై ఓటు వేయాలని అభ్యర్థించారు.వీరికి ఏ వీధిలో కి వెళ్ళినా మహిళలు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలుకుతూ మా ఓటు మీకే జనసేన కే అంటూ భరోసా ఇచ్చారు.వీరికి గాంధీ నగర్ టిడిపి జనసేన శ్రేణులు , ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.సినీ నటుడు పృధ్విరాజ్ ని చూసేందుకు సెల్ఫీలు తీసుకునేందుకు పిల్లలు , యువకులు మహిళలు ఉవ్విళ్లూరుతూగారు.అక్కడ నుండి తిరిగి వెళుతున్న క్రమంలో విజయరామరాజుపేట కూడలి వద్ద రోడ్డు పై జరిగిన ఒక ప్రమాదంలో గాయపడిన మహిళను తన కారులో ఆసుపత్రికి పంపించి తానెంటో మరోసారి నిరూపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అందరి ఆదరణ మరువలేనిదని అన్నారు. రానున్న మన ప్రభుత్వంలో చంద్ర బాబు ముఖ్యమంత్రి కాగానే అనకాపల్లి ని అభివృద్ధి పథంలో నడిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఆపదలో నేనున్నాను అంటూ కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ గాంధీనగరం డోర్ టు డోర్ ప్రచారం ముగించుకొని తిరిగి వస్తున్న క్రమంలో విజయరామరాజుపేట జంక్షన్ వద్ద ఒక వృద్ధ మహిళ కి ప్రమాదం జరిగిన ఘటన ఎదురుపడటంతో అదే సమయంలో అక్కడేఉన్న రామకృష్ణ చూసి వెంటనే స్పందించి ఆమెను తన సొంత వాహనంలో చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించి ఆమెకు మెరుగైన చికిత్స అందించాలని హాస్పిటల్ యాజమాన్యానికి సమాచారం ఇచ్చారు.

## మే 13, పోలింగ్ రోజున కార్మికులకు వేతనంతో కూడిన శలవు

### సహాయ కార్మిక కమిషనరు కె.వసంతరావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సాధారణ ఎన్నికల పోలింగ్ నిర్వహించే మే 13వ తేదీన కార్మికులకు వేతనంతో కూడిన శలవు మంజూరు చేయాలని కార్మిక శాఖ కమిషనర్ యం.వి. శేషగిరిబాబు ఆదేశాలు జారీ చేసినట్లు నర్సీపట్నం సహాయ కార్మిక కమిషనర్ కె.వసంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వున్న కార్మికులందరూ ఓటుహక్కును వినియోగించుకొనుటకు సెక్షన్ 135 బిఆర్ పి యాక్ట్ ప్రకారం వ్యాపారసంస్థలు, దుకాణాలు, వాణిజ్య సముదాయాలు తదితర సంస్థల యజమానులు తప్పనిసరిగా వేతనం కూడిన శలవు మంజూరు చేయాలన్నారు. యాజమాన్యాలు ఎవరైనా నిబంధనలను ఉల్లఘించి నట్లయితే జరిమానాతో కూడిన శిక్షకు గురికావలసి వుంటుదన్నారు

## మే 1 న ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేసేలా ఆదేశాలు ఇవ్వండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా వృద్ధులకి ఇచ్చే పింఛన్లు మే 1 న ఇంటింటికీ పంపిణీ చేసేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి ఆదేశాలు జారీ చెయ్యాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు, గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 66 లక్షల మంది పింఛనుదారులు ఉన్నారని 15 వేల సచివాలయాలు,1,35 వేల మంది సచివాలయం సిబ్బంది ఉన్నారని ఇంటింటికీ పంపిణీ చేయాలనుకుంటే సగటున 440 మంది పింఛను దారులు ఉంటారని వీరికి అదే గ్రామంలో రెండు మూడు రోజుల్లో సచివాలయం సిబ్బందితో పింఛను ఇప్పించ వచ్చని, ప్రభుత్వం గత నెలలో సక్రమమైన ఏర్పాట్లు చేయక పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 33 మంది వృద్ధులు మృతి చెందారని,ప్రస్తుతం రాష్ట్రంలో ఊహించని స్థాయి లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పింఛను దారులను సచివాలయం చుట్టూ తిప్పడం మంచిది కాదన్నారు,పింఛను పంపకాల చుట్టూ రాజకీయాలు చేరకుండా ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వం కి స్పష్టంగా ఆదేశాలు ఇవ్వాలని భీశెట్టి కోరారు.

**మద్యం అమ్మకాలపై దృష్టి సారించండి!!**

రాష్ట్రంలో మద్యం అమ్మకాల్లో చాలా అవకతవకలు జరుగుతున్నాయని కొన్నిచోట్ల మద్యం కొనుగోలు దారుడి నుండి డబ్బులు వసూలు చేస్తూ మరికొన్ని చోట్ల కార్డుపై అమ్మకాలు చేస్తున్నారని,బార్లు బార్ల తెరిచిపెట్టి మద్యం దుకాణాలు మూసివేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారని,నగదు రూపంలో జరుగుతున్న అమ్మకాల వెనుక జరిగే అవకతవకల పై రాష్ట్ర వ్యాప్తంగా విజిలెన్స్ అధికారులు దర్యాపు చేసేలా ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈసీ, సీఎస్ లకు రాసిన లేఖ ను విడుదల చేసారు, ఈ సమావేశం లోతెలుగుదేశం నేత బొలిశెట్టి శ్రీనివాసరావు పౌరవేధిక ప్రతినిధి కొలసాని రమణ, గిరిజన సంఘం నేత లెంకల విశ్వేశ్వర్రావు, పెంటకోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 12,88,921 మంది వోటర్లు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో 12 లక్షల 88వేల 921 మంది వోటర్లు వున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వారిలో 6 లక్షల 27 వేల 101 మంది పురుషులు, 6 లక్షల 61వేల792 మంది స్త్రీలు కాగా 25 మంది థర్డ్ జండర్ వోటర్లు వున్నారని చెప్పారు. ఇప్పటికే నామినేషన్ల ఘట్టం ప్రారంభమైందని, 26వ తేదీన స్కృటిని , 29వ తేదీన ఉప సంహరణలు వుంటాయని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కే.హరినాధ బాబు (ఆమ్ ఆద్మీ), డి సంతోష్ (కాంగ్రెస్) కలెక్టరేట్ పరిపాలనాధికారి రాజేశ్వరరావు డి.టి. రవిబాబు, ఎస్.ఎ. తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ మీ నార్జో 70 సిరీస్ 5జీ విస్తరణ

## ఈ విభాగంలో వేగవంతమైన ఈ ఫోన్‌లు రూ.10,999 నుంచి ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రియల్ మీ అనేది అతి నమ్మకమైన సేవలను అందించే స్మార్ట్ఫోన్ సంస్థ. ఈరోజు రియల్ మీ నార్జో 70 సేరీస్ 5 జి ని ప్రవేశ పెట్టింది. ఇది రియల్ మీ నార్జో వరుస లో ఒక ఒక కొత్త రకం. ఈ సేరీస్ రెండు బ్రేక్ త్రూ రియల్ మీ నార్జో 70 క్ష 5 జి మరియు రియల్ మీ నార్జో 70 5 జి లతో మొదలు పెట్టబడినది. రియల్ మీ నార్జో సిరీస్ అనేది మెరుగైన వినియోగదారుని అనుభవాన్ని అందించే ఒక స్టైలిష్ స్మార్ట్ఫోన్. దీనికి ఇండియా లో సుమారు 16 మిలియన్ కన్నా ఎక్కువ వినియోగదారులు ఉన్నారు. ఈ రియల్ మీ నార్జో సిరీస్ స్మార్ట్ఫోన్ టెక్నాలజీ ని మెరుగుపరుస్తుంది.ఈ పరికరాలు ఆధునిక టెక్నాలజీ తో మరియు ప్రీమియం ఫీచర్స్ తో, వినియోగదారులని ట్రెండ్ ని అనుసరించడంలో ముందు ఉండేలా దాని విభిన్న స్టైల్ ని తెలియజేసే విధంగా తయారు చేయబడ్డాయి. రియల్ మీ మరియు ఏమాజాన రెండు కలిసి ఒక ప్రణాళికా తో రియల్ మీ నార్జో వరుస లో వినియోగదారులకి మెరుగైన కొనుగోలు అనుభవాన్ని అందిస్తున్నాయి. రియల్ మీ నార్జో సిరీస్ యమజాన డాట్ ఇన్ మరియు ఇతర వాటిలో అందుబాటులో ఉంటుంది మరియు వినియోగ దారులకి ఆధునిక టెక్నాలజీ ని అందించే హామీ ని ఇస్తుంది. రియల్ మీ యొక్క డ్యూయల్ ప్లాట్ఫామ్ ప్రణాళిక వరుస లో రియల్ మీ దాని మొదటి ఆన్లైన్ స్టోర్ ని యమజాన్ లో మార్చ్ 2023 లో మొదలుపెట్టింది.

లాంచ్ గురించి మాట్లాడుతూ " రియల్ మీ నార్జో 70 సిరీస్ 5 జి ని లాంచ్ చేస్తున్నట్టు మేము ప్రకటిస్తున్నందుకు మేము సంతోషంగా ఉన్నాము. ఇది ఎక్కడా చూడని టెక్నాలజీ ని మరియు ప్రీమియం ఫీచర్స్ ని తన వినియోగదారులకి అందిస్తుంది అని ఒక నిబద్ధత తో ఉన్నాము. ఈ సిరీస్ భవిష్యత్తు స్మార్ట్ ఫోన్ ల డిజైన్ ని మెరుగుపరుస్తుంది మరియు వినియోగదారుని అనుభవాన్ని పొందుపరుస్తుంది మరియు ఎన్నడూ మారే డిజిటల్ లాండ్ స్కేప్ ని నిలుపుతుంది. దాని యొక్క మెరుగైన మరియు శక్తివంతమైన ఫీచర్స్ తో రియల్ మీ నార్జో 70 సిరీస్ 5 జి స్మార్ట్ ఫోన్ అనుభవాన్ని తిరిగి రాస్తుంది. మన ముద్ర ని కొనసాగిస్తూ ఉండగా భారత దేశంలో సుమారు 16 మిలియన్ వినియోగదారులకు చేరుకున్నాము.

# జోగన్నకు అడుగడుగున నీరజనాలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఏం అర్ నగరం గ్రామ ప్రజలును కలుసుకుని జగనన్నకు మద్దతుగా నిలవాలని ప్రజలను ఎమ్మెల్యే అలజంగి జోగారావు అభ్యర్థించారు.

గోపాలపురం గ్రామంలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు ప్రజల ఆశీర్వాదం స్వీకరణ పార్వతీపురం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు గారి నేటి ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్వతీపురం మండలం, ఏం అర్ నగరం గ్రామంలో ప్రజలను కలుసుకుని జగనన్నకు మద్దతుగా నిలవాలని, మీ అందరికీ ఏళ్ల వేళలా అండదండగా నిలిచిన మన ప్రియతమ నాయకుడు జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరగా తప్పక తామంతా జగనన్నను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారు అని గ్రామ ప్రజలు తెలిపారు అనంతరం గోపాలపురం గ్రామంలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు మండుటెండను సహితం లెక్కచేయకుండా గ్రామంలో గడప గడపకు తిరిగి ప్రజలను కలుసుకుని ప్రజలందరికీ మేలు చేసిన మన అందరి నాయకులు వైయస్ జగన్మోహన్రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని అందరూ కూడా ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఒకటి ఎంపీకి, రెండవది ఎమ్మెల్యే గా పోటీ చేయుచున్న నాకు వేసి గెలిపించి తద్వారా జగనన్నకు మద్దతుగా నిలవాలని, ప్రతీ గడప వద్దన ప్రజలను అభ్యర్థించి వారి వద్దనుంచి ఆశీర్వాదములు తీసుకుంటూ ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోమ్మి రమేష్, స్థానిక ప్రజా ప్రతినిదులు ఎంపీటీసీ బడే రామారావు, సర్పంచ్ పెండ స్రవంతి, వైస్ ఎంపీపీ సీనియర్ నాయకులు పోల సత్యన్నారాయణ, యాళ్ళ ఈశ్వర ప్రతాప్, మజ్జి శేఖర్, ముచ్చల సత్యం నాయుడు, పల్లి భాను ప్రకాష్, పియేసిఎస్ చైర్మన్లు కాపారపు సత్యన్నారాయణ, తీళ్ళ సివున్నాయుడు, జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ వెంపలి గుర్రాజు, అత్మ చైర్మన్ వై తిరుపతి రావు, వివిధ గ్రామాల సర్పంచ్లు గండి శంకరరావు, మాడక విశ్వనాధం, బడే శిరంజన్, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయం కన్వీనర్లు ఇట్లా సూర్యనారాయణ, చందక దేశాలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గృహ సారదులు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాంగణ నియామకాలలో డైట్ విద్యార్థుల ప్రతిభ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ కళాశాల నందు ఇంజినీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు యాక్సెంచర్ మల్టీ నేషనల్ కంపెనీ వారు నిర్వహించిన నియామకాలలో అత్యుతమ ప్రదర్శన కనబరిచి ప్లేసెమెంట్ సాధించారు. యాక్సెంచర్ వారు విడుదల చేసిన తొలి విడత జాబితా లో డైట్ కళాశాల విద్యార్థులు 20 మంది 4.47 లక్షల వార్షిక ఆదాయంతో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభ లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు శిక్షణ విషయం లో ఎలాంటి రాజీ పడకుండా ఉత్తమ శిక్షకుల ద్వారా క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ఇస్తామని తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ వైకుంఠ రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లో డైట్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది అని తెలుపుతూ ఈ నియామకాలు దానికి ఉదాహరణ అని అభిప్రాయపడ్డారు . ఈ నియామకాలు విద్యార్థుల పట్టుదలకు కళాశాల కృషికి అద్దంపడుతోంది అని వివరిస్తూ యాక్సెంచర్ కంపెనీ త్వరలో విడుదల చేయబోయే జాబితా లో మరింత మందికి నియామకాలు అందుతాయి అని ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ హేమంత్ కుమార్ ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్, డీన్ అకాడెమిక్స్ డాక్టర్ కే పార్వతి , అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీ కృష్ణ నాగ్ వివిధ విభాగాధిపతులు మరియు ప్లేసెమెంట్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# పి.యం. రాష్ట్రీయ బాల పురస్కార్-2024 కు దరఖాస్తులు ఆహ్వానం

## స్త్రీ శిశు సంక్షేమ శాఖ పి.డి. అనంతలక్ష్మి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** "ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్-2024"నకు అర్హులైన బాలబాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ పి.డి. అనంతలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, సాంస్కృతిక, కళలు, క్రీడలు, సమాజ సేవ, పాండిత్యం, సాహస రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలలు పురస్కారాల అర్హులు https://awards.gov.in ద్వారా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన భారతీయ బాలల(ది 31.07.2024 వ తేది నాటికి 5 సంవత్సరాలు నిండి, 18 సం.లు దాటని వారు అర్హులని, ఎంపిక కాబడిన బాలలకు గౌరవ భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పతకం, నగదు, ధృవ పత్రం అందజేస్తారని చెప్పారు. అర్హులైన బాలలు తేదీ31.07.2024 వ గడువు తేది లోగా ఆన్ లైన్ లో నామినేషన్లు సమర్పించవలెనని కోరారు. పూర్తి వివరాలు కొరకు https://awards.gov.inలో మార్గదర్శకాలు పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని చెప్పారు.

# పశ్చిమలో వైసీపీ జెండా ఎగరేద్దాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురుతుందని, అత్యధిక మెజార్టీతో గెలవాలంటే నాయకులు, కార్యకర్తలే కీలకమని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. 91, 92 వార్డులకు చెందిన పార్టీ క్యాడర్ సమావేశం జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో గోపాలపట్నం కుమారి కల్యాణమండపంలో జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చెయ్యాలని, క్షేత్ర స్థాయిలో గట్టి కృషి అవసరమని హితవు పలికారు. పశ్చిమ నియోజకవర్గం లో వైసీపీ జెండా ఎగరేసి, సత్తా చూపుదామని , దీనికి ఆయా వార్డుల నాయకులు కార్యకర్తల పనితనం మీద ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో వైసీపీకి సానుకూల వాతావరణం ఉందని, దీనిని అనుకూలంగా మలుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్.ఎ రెహమాన్, పేడాడ రమణి కుమారి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ,91 వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు ,92 వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు ,పార్టీ మండల అధ్యక్షులు గేదెల మురళీకృష్ణ ,91, 92 వార్డుల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ఎస్ఎల్ఎఫ్ సభ్యులు బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్లు, గృహసారథులు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళ అభివృద్ధి ద్వారానే సమాజం అభివృద్ధి




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** రామ్ కీ ఫౌండేషన్ సహకారంతో శ్రేయ ఫౌండేషన్ నిర్వహించిన కుట్టు శిక్షణా కార్యక్రమం ముగింపు వేడుకలకు గిరిధర్ బక్షి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏప్పుడు మహిళా అభివృద్ధి జరుగుతుందో అప్పుడు మాత్రమే సమాజ అభివృద్ధి జరుగుతుంది. అంతర్గతంగా ప్రతి మహిళలోను కొన్ని ప్రత్యేకమైన నైపుణ్యాలు ఉంటాయి, మహిళలలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి వాటిని మెరుగుపరుచుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా మెరుగుపడటానికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలను ఉద్దేశించి రామ్ కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ కే.శ్రీకాంత్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ధరలు మధ్యతరగతి కుటుంబాలపై పెను భారాన్ని మోపుతున్నాయి. భర్తతో పాటు భార్య కూడా కొంత ఆదాయాన్ని సంపాదించినప్పుడు కుటుంబాల యొక్క ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటమే కాకుండా జీవన ప్రమాణాల పెరుగుదలకు ఎంతో ఉపయోగపడుతుంది

చివరిగా ఈ కార్యక్రమంలో శ్రేయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు అయినటు వంటి డాక్టర్ ఉషా మాట్లాడుతూ ఆరు నెలల పాటు రెండు బ్యాచ్లుగా 60 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగిందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఎంతో శ్రద్ధగా శిక్షణ తీసుకోవడం జరిగిందని శిక్షణ పూర్తి అయిన మహిళలకు వివిధ సంస్థలను సంప్రదించి ఉపాధి కల్పించడానికి రామ్ కి ఫౌండేషన్ సహకారంతో కృషి చేస్తామని చెప్పడం జరిగినది. చివరిగా శిక్షణ పూర్తి చేసిన మహిళలకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామ్ కీ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, రాజేశ్వరి, శ్రియ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ



**పరవాడ, విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం రావాడ పంచాయతీ జల్లెలపాలెం గ్రామ ఆరాధ్య దేవత శ్రీ శ్రీ మరిడి మాంబ అమ్మవారు పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము 5 గంటల నుండి భక్తులు అమ్మవారు దర్శనం చేసుకొని మొక్కలు చెల్లించుకున్నారు. మాజీ జెడ్పిటిసి పైల జగన్నాథరావు, పంచకర్ల ప్రసాద్, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకట రమణ, సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యాపు చిన్నా , బుగిడి గోవింద్, చిన్నా రావు, అప్పలనాయుడు,మేడిశెట్టి మాణిక్యం (ఉత్సవ కమిటీ చైర్మన్) తదితరులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ఉచిత ప్రసాదాలు మంచినీళ్లు కమిటీ వారు అందజేశారు.

# వర్ధంతి సభలో పేదలకు 300 దుప్పట్లు పంపిణీ



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులు తల్లి దూళి నాగతల్లి మొదటి వర్ధంతి సందర్భంగా గురువారం నాడు హరిపురం గ్రామంలో గల ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో సోదరులు అప్పారావు, పరమేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి సుమారు 300 మంది పేదలకు చీరలు, పండ్లు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులు దూళి మహాలక్ష్మి నాయుడు హరిపురం గ్రామానికి మాజీ సర్పంచ్ గా పనిచేసేటప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో తన తల్లి ఎప్పుడూ తోడుగా నిలుస్తూ ప్రజలకు సహాయ పడేదన్నారు. తనకు అవకాశం ఉన్నంత తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పేదలకు తోడుగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధూళి రమణ,టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కోన అప్పలనాయుడు, టీడీపీ నాయకులు డి.నూకరాజు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# పట్నాలో ఘోర అగ్ని ప్రమాదం.. ఆరుగురు సజీవ దహనం




పట్నా: బిహార్ రాజధాని పట్నాలోని పున్‌పున్ ప్రాంతంలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు గాయపడగా.. పలువురు మరణించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్నా నడిబొడ్డున ఉన్న హోటల్‌లో గురువారం ఉదయం 11 గంటలకు అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంటలు క్రమంగా హోటల్ మొత్తం వ్యాపించి, అన్ని ఫ్లోర్లకు విస్తరించాయి.

అప్పటికే హోటల్‌లో ఉన్న చాలా మంది మంటలు రావడాన్ని గుర్తించి ప్రాణ భయంతో బయటకి పరుగులు తీశారు. అయితే దురదృష్టవశాత్తు కొందరు అందులోనే ఉండిపోయారు. బయటకి వద్దామన్నా దారి లేకపోవడంతో ఆరుగురు అక్కడికక్కడే సజీవ దహనం అయ్యారు.

ఈ ఘటనలో 30 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళ సిబ్బంది 2 గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. గాయపడ్డ 30 మందిని పోలీసులు రక్షించారు. ఇందుకోసం 8 అగ్నిమాపక యంత్రాలను ఘటనాస్థలికి చేర్చారు. రైల్వే స్టేషన్ సమీపంలోని రద్దీగా ఉండే ప్రాంతంలో ప్రమాదం జరిగింది. మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలిస్తున్నట్లు సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాజీవ్ మిశ్రా తెలిపారు.

హోటల్‌లో మంటలు ప్రారంభమై ఇతర భవనాలకు వ్యాపించాయని ప్రత్యక్ష సాక్ష్యులు చెప్పారు. పోలీసులు హోటల్ మొదటి అంతస్థులో ఓ తల్లి కుమార్తె మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనలో హోటల్ సెల్లార్‌లో ఉన్న వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. "మంటలను అదుపులోకి తెచ్చాం. మాకు ఉదయం 11 గంటలకు సమాచారం అందింది. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటాం. కారకులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని డీఐజీ మృత్యుంజయ్ కుమార్ చౌదరి వివరించారు. అగ్నిప్రమాద ఘటనపై సీఎం నితీశ్ కుమార్ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

**సమీపంలోనే హత్య..**

పట్నాలోని పున్‌పున్ ప్రాంతంలో JD(U) నేతని మోటార్‌సైకిల్‌పై వచ్చిన దుండగులు కాల్చి చంపిన కొద్ది గంటలకే హోటల్ ప్రమాదం జరిగింది. జేడీయూ నేత సౌరవ్ కుమార్ బుధవారం అర్ధరాత్రి 12.15 గంటలకు ఓ వివాహ వేడుకకు వెళ్లి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఆయనపై కాల్పులు జరిపి పారిపోయారు. దీంతో సౌరవ్ అక్కడికక్కడే మృతి చెందారు. నిందితులను పట్టుకునేందుకు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించామని మసౌర్హి ఎస్‌డీపీఓ కన్హయ్య సింగ్ తెలిపారు.

# ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులు కొత్తపల్లి గీత, పాంగి రాజారావు గెలుపు ఖాయం

## ముంచింగి పుట్ ప్రచారంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక





**పాడేరు/ముంచింగిపుట్, (విశాఖ సమాచారమ్):** అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత, అరకు వేలి అసెంబ్లీ అభ్యర్థుల గెలుపు ఖాయమని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక అన్నారు,గురువారం అరకు వేలి అసెంబ్లీ ముంచింగి పుట్ మండలం లో బీజేపీ ముంచింగి పుట్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ , టీడీపి దారుల సర్పంచ్ పాండు రంగస్వామి, వనభ సింగి సర్పంచ్ వి లక్ష్మణ్ సిరగం నరసింగరావు ఆధ్వర్యంలో బీజేపీ టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థులు విజయానికి సుజనకోట, ఏనుగు రాయి,దారెల పంచాయతీ గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రచారం చేశారు,ఎన్ డి ఏ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఫించన్ 4000 రూ,ప్రతీ గృహిణి కి 15000 వేల రూపాయల ,మూడు గ్యాస్ సిలిండర్ లు ఏడాదికి, నిరుద్యోగులకు 3000 రూ నెలకు ,రైతులకు ఏడాదికి 20 ,000 రూపాయల ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు, రాష్ట్రంలో అవినీతి వైసీపీ పాలన కు మే 13 న జరిగే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రతీ ఓటరు కమలం పువ్వు గుర్తు పై వోటు వేయాలని రవికుమార్ పెనుమాక కోరారు, కేంద్ర ప్రభుత్వ పథకాలు గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా ఉచితంగా బియ్యం సరఫరా చేస్తు న్నారు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అని రైతులకు 6000 రూ రైతులకు ఖాతాలో వేస్తున్నారు నరేంద్రమోదీ అని ప్రతీ మారుమూల ప్రాంతాల్లో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటి ఇంటికి కోలాయి లు ద్వారా మంచినీట సరఫరా చేస్తున్నారు అని అలాగే ప్రతీ మారుమూల ప్రాంతాల్లో రహదారులు నిర్మాణం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా రోడ్లు వేస్తున్నారు అని తెలిపారు,ఈ కార్య క్రమంలో బీజేపీ నాయకులు కుడుముల వెంకట రమణ, మత్యరాజు, రత్న రావు పడాల్, సుబ్బారావు, రెయ్యల నారాయణ, బి సుబ్బు,టీడీపీ నాయకులు సమర్ల బోసు,తదితరులు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్వతీపురం గడ్డాపై తెలుగుదేశం సునామి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మండుటెండను లెక్క చేయకుండా ర్యాలీకి తరలి వచ్చి తన అభిమానాన్ని చాటుకున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులుఉరకలెత్తిన ఉత్సాహంతో గురు వారం కదిలిన తెలుగు తమ్ములు, జన సైనికులు ఊరకలేతారు. పార్వతీపురం అంత పసుపు మయాంగ మారింది. కాషాయం కార్యకర్తలు మండు టెండా చల్లని వెన్నెలా అన్నట్టు సాగిన ర్యాలీ మధ్యలో టీడీపీపై, కూటమి అభ్యర్థి విజయచంద్ర మీద అభిమానంతో గజమాల వేసిన అభిమానులు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో హేమలతకు నామినేషన్ బోనెల విజయ్ చంద్ర దాకలు చేసారు.పార్వతీపురం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి విజయచంద్ర ను ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే పార్వతిపురం నియోజవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపిన విజయచంద్ర గత ప్రభుత్వంలో పార్వతీపురంలో జరిగిన అవినీతి, అక్రమాలను వెలికి తీస్తా మన్నారు. తాగు నీరు, సాగు నీరు, ప్రాజెక్ట్, విద్యపై మౌలిక సదుపాయాలు పై ప్రత్యేక చర్యలు చెప్పడతామన్నారు.

పార్వతీపురం నియోజవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజయ్ చంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, జనసైనికులు, బిజెపి నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన నామినేషన్ల పర్వం

## పెద్ద ఎత్తున పోటీ పడ్డ స్వతంత్ర అభ్యర్థులు



ఏపీ, తెలంగాణలో నామినేషన్ల పర్వం ముగిసింది. చివరి రోజు కావడంతో అన్ని పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు స్వతంత్రు కూడా పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. అనుచరులతో కలిసి ర్యాలీగా తరలివెళ్లి నామినేషన్లు వేశారు. ఇక శు క్రవారం నుంచి నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఈనెల 29 వరకు నామినేషన్లు విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ స్థానాలకు 3,300లకు పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. 25 పార్లమెంట్ స్థానాలకు 600మందికి పైగా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇటు తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు 600ల మందికి పైగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలైన నామినేషన్లను రేపటినుంచి పరిశీలించనున్నారు. ఈసీ రూల్స్‌కి అనుగణంగా అభ్యర్థులు నామినేషన్లను పూర్తి చేశారా లేదా అన్నది క్లియర్‌గా పరిశీలించనున్నారు. ఒకవేళ తేడా వస్తే ఆ నామినేషన్‌ను తిరస్కరిస్తారు. మరోవైపు ఈనెల 29 వరకు నామినేషన్లను విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంది. వచ్చే నెల 13న ఏపీలో అసెంబ్లీ, ఎంపీ.. తెలంగాణలో ఎంపీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అలాగే కంటోన్మెంట్ ఉప ఎన్నిక పోలింగ్ కూడా అదే రోజు జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# బ్యాంకు మేనేజర్‌ను కిడ్నాప్ చేసిన జంట..

## 800 కిలోమీటర్లు తీసుకెళ్లి రూ.50 లక్షలు డిమాండ్



సినిమా స్టైల్‌లో కిడ్నాప్‌కు పాల్పడిన భార్యాభర్తలు.. చివరికి పోలీసులకు అడ్డంగా దొరికిపోయారు. ఓ బ్యాంకు మేనేజర్‌ను అపహరించి ఏకంగా రూ.50 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే అన్ని డబ్బులు చెల్లించుకోలేకపోయిన ఆ బ్యాంకు మేనేజర్ కుటుంబం.. పోలీసులను ఆశ్రయించింది. దీంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. బ్యాంకు మేనేజర్‌ను రక్షించి.. నిందితులైన భార్యాభర్తలను అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఇక బ్యాంకు మేనేజర్‌కు బుల్లెట్ గాయాలు అయినట్లు గుర్తించి.. ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటన హర్యానాలోని ఫరీదాబాద్‌లో శనివారం చోటు చేసుకుంది.

ఢిల్లీలో బ్యాంక్ మేనేజర్‌గా పనిచేసే సతీష్ అనే వ్యక్తి తన భార్యతో కలిసి ఫరీదాబాద్‌లోని సెక్టార్ 62 లో నివసిస్తున్నాడు. అయితే అదే ప్రాంతంలో ఉండే భూపేంద్ర.. ఎలాగైనా సతీష్‌ను కిడ్నాప్ చేసి డబ్బులు కొట్టేయాలని ప్లాన్ వేశాడు. అందుకు తన భార్య, మరో స్నేహితుడితో కలిసి పథకం వేశాడు. అయితే వీరు సతీష్ ఇంటి వద్ద రెక్కీ నిర్వహించిన నిందితులు.. రాత్రిపూట సతీష్ ఇంటి మెయిన్ డోర్ మూసి ఉండదని గుర్తించారు. చివరికి శనివారం అర్ధరాత్రి.. సతీష్ ఇంట్లోకి చొరబడ్డారు. సతీష్ తలపై తుపాకీ ఉంచి.. బెదిరించారు.

ఆ సమయంలో సతీష్ స్నేహితుడు అమిత్ వారిని అడ్డుకునే ప్రయత్నం చేయగా.. సుత్తెతో భూపేంద్ర దాడి చేశాడు. అనంతరం సతీష్ కారుతోపాటు పర్సు, అక్కడ ఉన్న వారి అందరి ఫోన్లు తీసుకుని అదే సతీష్ కారులోనే పరారయ్యారు. కారులోకి ఎక్కిన తర్వాత సతీష్ కాళ్లు, చేతులు, నోరు కట్టేసి సీటు కింద కనపడకుండా చేశారు. ఇక కారులో డీజిల్ పోసేందుకు సతీష్ క్రెడిట్ కార్డును నిందితులు ఉపయోగించారు. ఈ నేపథ్యంలోనే ఫరీదాబాద్ నుంచి హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్‌కు చేరుకున్నారు.

బిలాస్‌పూర్ చేరుకున్న తర్వాత భూపేంద్ర ఇతర కిడ్నాపర్లు.. సతీష్ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి రూ. 50 లక్షలు డిమాండ్ చేశారు. అప్పటికే సతీష్ భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హర్యానా క్రైం బ్రాంచ్ పోలీసులు ఆరు స్పెషల్ టీమ్స్ రంగంలోకి దిగాయి. అయితే నిందితులను పట్టుకునేందుకు క్రైమ్ బ్రాంచ్ అధికారులే వారితో మాట్లాడారు. చివరికి రూ.5 లక్షలు ఇచ్చేందుకు డీల్ కుదుర్చుకున్నారు. అయితే ఆ రూ.5 లక్షలను సతీష్ బ్యాంకు అకౌంట్లో వేయాలని నిందితులు డిమాండ్ చేశారు. తమ వద్ద అంత డబ్బులేదని చెప్పడంతో మొదట రూ.1 లక్ష అకౌంట్లో వేసి.. మిగితా రూ.4 లక్షలను డబ్బు రూపంలో ఇవ్వాలని సూచించారు.

ఈ క్రమంలోనే సతీష్ భార్య నుంచి డబ్బు తీసుకునేందుకు భూపేంద్ర కేలి బైపాస్ వద్దకు చేరుకున్నాడు. క్యాబ్‌లో వచ్చి ఆమె దగ్గర డబ్బు తీసుకున్న తర్వాత మళ్లీ క్యాబ్ ఎక్కాడు. అయితే అప్పుడే రంగంలోకి దిగిన పోలీసులు.. భూపేంద్రను అరెస్ట్ చేశారు. అనంతరం అతడ్ని విచారణ చేయగా.. సతీష్‌ను ఉత్తర్‌ప్రదేశ్‌లోని మథురకు తరలించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలోనే భూపేంద్ర పోలీసులకు చిక్కాడని తెలిసి.. మిగిలిన నిందితులు పరారయ్యారు. ఆ తర్వాత మథురలో కిడ్నాప్ అయి ఉన్న సతీష్‌ను పోలీసులు రక్షించారు. బుల్లెట్ గాయాలతో ఉన్న సతీష్‌ను పోలీసులు ఆస్పత్రికి తరలించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

# టిడిపి నుంచి వైసీపీలోకి చేరిన పలువురు నాయకులు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు 73 వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ సమక్షంలో గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన ఇస్తున్న నమ్మకాన్ని, ధైర్యాన్ని చూసి తామంతా వైసిపిలో చేరుతు న్నామని చెప్పుకొచ్చారు.

ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ను పార్టీ అధిష్టానం ఎప్పుడూ విస్మరించదని వారికి కష్టసుఖాల గురించి ఆలోచిస్తుందని చెప్పారు. వైసిపిలో ఉన్న నాయకులకు, కార్యకర్తలకు సమాజంలో గౌరవ మర్యాదలు ఉంటాయని ఆయన తెలియజేశారు.

వైసీపీలో చేరిన వారిలో కరణం కనకారావు, దాసరి హరీష్, గేదెల లక్ష్మణరావు, కరణం దుర్గారావు, వసంత రమణ, వాసపల్లి రాజు. నీలకాయల అప్పలరాజు, మడకల గోవిందరావు పెద్దింటి రామకృష్ణ, గొర్లి శివకుమార్ తదితరులు ఉన్నారు.

# యువతరాన్ని ఆకర్షిస్తున్న "మార్కెట్ మహాలక్ష్మి"




**(విశాఖ సమాచారమ్), (సినిమా డస్క్):** మార్కెట్ మహాలక్ష్మి సందడిగా ఉండే మార్కెట్ యార్డులో కూరగా యలు అమ్ముకునే ఆకర్షణీయమైన అమ్మాయి తో ప్రేమలో పడిన ఐటీ ఉద్యోగి యొక్క హృదయపూర్వక కథ.

ఈ చిత్రం వారి బంధం యొక్క అందమైన ప్రయాణం మరియు ఊహించని మలుపులు మరియు కామెడీ యొక్క సమ్మేళనం.

మార్కెట్ మహాలక్ష్మిలో, కథానాయకుడు, ఒక ఐటి ఉద్యోగి (పార్వతీశం), అతని తల్లిదండ్రులు, (కేదార్ శంకర్ మరియు జయ నాయుడు). తండ్రి కొడుకుని ఇంజనీర్ చేసి తన కెరీర్ ద్వారా భారీ కట్నం పొందాలని కలలు కంటాడు. అయినప్పటికీ, వారు తీసుకువచ్చిన సంబంధాలను కొడుకు తిరస్కరిస్తూ ఉంటాడు .

కొడుకు మార్కెట్ యార్డ్‌లో అందమైన మరియు స్వతంత్ర భావాలు గల కూరగాయల విక్రేత అయిన మహాలక్ష్మి (ప్రణీక అన్విక)ని కలవడంతో అతని జీవితం ఊహించని మలుపు తిరుగుతుంది.

పార్వతీశం మహాలక్ష్మితో గాఢంగా ప్రేమలో పడి, ఆమె అతని భావాలకు ఎలా ప్రతిస్పందించిందో మరియు వారి తల్లిదండ్రులు వీరి ప్రేమ ను అంగీకరిస్తారో లేదా చిత్రము లో చూడాలి .

**విశ్లేషణ:** పార్వతీశం తన పాత్రను అత్యద్భుతముగా నటించాడు. అతని సరసన, ప్రణీక అన్విక బోల్డ్ మరియు స్వతంత్ర మహిళగా అలరించింది. వివిధ పరిస్థితులను దృఢ విశ్వాసంతో నేర్పుగా ఎదురుకుంది. వారి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చిత్రానికి ప్రాణం పోస్తుంది, వారి సన్నివేశాలు నిజంగా ఆకర్షణీయంగా ఉంటాయి.

కేదార్ శంకర్ తన ప్రభావవంతమైన డైలాగ్‌లు మరియు ఘాటైన నటనతో అందరి దృష్టిని ఆకర్షిస్తాడు. కేదార్ శంకర్ తండ్రి పాత్ర లో జీవించారు. ఆ హావభావాలు తండ్రి కొడుకు మధ్య సంభాషణలు నిజమైన కోడుకు తండ్రి లాగా నటించారు.

సతీష్ సారిపల్లి కేదార్ శంకర్ స్నేహితునిగా నటించారు.

ముక్కు అవినాష్ మరియు బాషా తమ నటనతో ప్రేక్షకుల నుండి నవ్వు తెప్పిస్తూ చిరస్థాయిగా నిలిచిపోయారు . హర్షవర్ధన్ హర శ్రీనివాస్, మరియు రష్మిత పంథాగాని వంటి సహాయ నటులు తమ పాత్రలను బాగా పోషించారు మరియు మొత్తం కథనానికి సహకరిస్తారు.

"మార్కెట్ మహాలక్ష్మి" కోసం కథాంశాన్ని రూపొందించిన దర్శకుడు ముఖేష్, ఒక ఐటి ప్రొఫెషనల్ మరియు మార్కెట్ యార్డ్‌లోని ఒక అమ్మాయి మధ్య ప్రేమ అనే కథ తో అలరించారు.

. ఏది ఏమైనప్పటికీ, మొదటి సగం ముగింపులో ఒక ఆసక్తికరమైన ట్విస్ట్ మరింత భావోద్వేగంతో కూడిన సెకండాఫ్‌కు వేదికగా నిలిచింది.

కథనం పురోగమిస్తున్న కొద్దీ, ముఖేష్ నేర్పుగా ప్రధాన జంట మరియు వారి కుటుంబాల మధ్య సంబంధాల యొక్క చిక్కులపై దృష్టి పెడతాడు. ఆలోచింపజేసే డైలాగ్‌లు కథాంశానికి లోతును జోడించి ప్రేక్షకులపై శక్తివంతమైన ప్రభావాన్ని చూపుతాయి.

**తేజ్**
**9346115789**

# అమెరికా వ్యాప్తంగా విద్యార్థుల నిరసనలు




**వాషింగ్టన్ :** గత కొన్ని వారాలుగా గాజాకు సంఘీభావంగా అమెరికా వ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. కొలంబియా, యేల్, న్యూయార్క్ యూనివర్శిటీలతో పాటు పలు కళాశాలల్లో శిబిరాలు ఏర్పడ్డాయి. విద్యాసంస్థల యాజమాన్యాలు నిరసనకారులను అదుపులోకి తీసుకునేందుకు భద్రతా దళాలను మోహరించాయి.

గాజాలో శాశ్వత కాల్పుల విరమణ చేపట్టాలని, ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా అందిస్తున్న మిలటరీ సాయాన్ని నిలిపివేయాలని, నిరసనల్లో పాల్గన్న విద్యార్థులు, అధ్యాపకులపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తున్నారు. యూదు, ముస్లింలకు చెందిన వ్యక్తులతో పాటు విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులు, అధ్యాపకులు పాలస్తీనాకు మద్దతుగా చేపడుతున్న ఆందోళనల్లో పాల్గంటున్నారు. 'స్టూడెంట్స్ ఫర్ జస్టిస్ ఇన్ పాలస్తీనా', 'జెవిష్ వాయిస్ ఫర్ పీస్' వంటి సంస్థలు ఈ నిరసనలకు అధ్యక్షత వహిస్తున్నాయి. క్యాంపస్‌లలో ఏర్పాటు చేసిన శిబిరాలలో సర్వమత ప్రార్థనలు, సంగీత కార్యక్రమాలు, డ్రాయింగ్స్ వంటివి చేపడుతున్నారు. శాంతియుతంగా నిరసన చేపడుతున్న దాదాపు వందమందికి పైగా విద్యార్థులను, అధ్యాపకులను పోలీసులు గతవారం అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676